ప్రజాశక్తి

శుక్రవారం 19 ఏప్రిల్ 2024 | 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

మీడియాతో మాట్లాడుతున్న సిహెచ్.బాబూరావు, చిత్రంలో డి.వి.కృష్ణ, డి.కాశీనాథ్

ప్రజల కోసం త్యాగాలు చేసేవారిని గెలిపించండి

- భూకబ్జాలు, దందాలు, దౌర్జన్యాలు చేసే వారిని తిరస్కరించండి
- ఇండియా వేదిక బలపరిచిన సిపిఎం అభ్యర్థి సిహెచ్.బాబూరావు విజ్ఞప్తి

ప్రజాశక్తి - విజయవాడ : కేసులు, నిర్బంధాలను సైతం లెక్క చేయకుండా ప్రజల కోసం, వారి సంక్షేమం కోసం త్యాగాలు చేసే అభ్యర్థులను గెలిపించాలని, దౌర్జన్యాలు, దోపిడీలు, భూకబ్జాలు చేసే వారిని తిరస్కరించాలని కాంగ్రెస్, సిపిఐ, ఆమ్ ఆద్మీ, ఇండియా వేదిక బలపరిచిన సిపిఎం సెంట్రల్ నియోజకవర్గ అభ్యర్థి చిగురుపాటి బాబూరావు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గవర్నర్‌పేటలోని శ్రీశ్రీభవన్‌లో గురువారం ఆయన... ఆ పార్టీ ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ, రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈసమావేశంలో బాబూరావు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి, వారి సంక్షేమానికి అనేక త్యాగాలకోర్చి నిరంతరం రాజీలేని పోరాటలు చేస్తున్న ఉద్యమ కారులపై కేంద్రంలోని బిజెపి-మెడీ ప్రభుత్వం, ఇటు రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం, గతంలో టిడిపి ప్రభుత్వం ఇష్టారాజ్యంగా అనేక అక్రమ కేసులు బనాయించాయని వివరించారు. ఉద్యమకారులను కోర్టులు చూట్టూ తిప్పుతున్నాయన్నారు. మరోవైపు అక్రమంగా ఆస్తులు కూడబెట్టుకుంటూ ప్రజలపై దౌర్జన్యాలు చేస్తూ, చీటింగ్, భూకబ్జాలు, భూదందాలకు పాల్పడుతున్న అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీల నేతలపై ఎటువంటి కేసులు పెట్టడంలేదన్నారు. ప్రజల కోసం పని చేస్తున్న సిపిఎం, ఇతర వామపక్ష నేతలపై పెట్టిన అక్రమ కేసులను తక్షణమే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. నీటి మీటర్లుకు వ్యతిరేకంగా పోరాడినందుకు, అమరావతి రాజధాని రైతులు చేస్తున్న న్యాయమైన పోరాటానికి మద్దతునిచ్చినందుకు, (మిగతా 2లో)

ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

- తొలిరోజు 18 నామినేషన్లు దాఖలు
- ఎన్‌టిఆర్ జిల్లాలో 13, కృష్ణాలో 5

ప్రజాశక్తి - విజయవాడ, కలెక్టరేట్ (కృష్ణా) : సాధారణ ఎన్నికలు-2024లో భాగంగా గురువారం ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైంది. దీంతో ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో నామినేషన్ల పర్వం ప్రారంభమైంది. తొలిరోజు ఈ రెండు జిల్లాల్లో మొత్తం 18 నామినేషన్లు దాఖలయ్యాయి. ఎన్‌టిఆర్ జిల్లాలో విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గానికి రెండు, అసెంబ్లీ నియోజకవర్గాలకు 11 నామినేషన్లు దాఖలయ్యాయి. అలాగే కృష్ణాజిల్లా అసెంబ్లీ నియోజకవర్గాలకు ఐదు నామినేషన్లు దాఖలయ్యాయి. తొలిరోజు నామినేషన్లు దాఖలు చేసిన ప్రముఖుల్లో జగ్గయ్యపేట టిడిపి అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), తిరువూరు (ఎస్‌సి) వైసిపి అభ్యర్థి నల్లగట్ల స్వామిదాసు, విజయవాడ పశ్చిమ బిజెపి అభ్యర్థిగా సుజనా చౌదరి, గన్నవరం, పామర్రు టిడిపి అభ్యర్థులు యార్లగడ్డ వెంకట్రావు, వర్ల కుమార్ రాజా ఉన్నారు. విజయవాడ పార్లమెంట్‌కు తొలిరోజు ఇద్దరు రెండేసి సెట్ల చొప్పున నామినేషన్లు దాఖలు చేశారు. రిటర్నింగ్ అధికారి ఎస్.డిల్లీరావుకు సోషలిస్టు యునిటీ సెంటర్ ఆఫ్ ఇండియా (కమ్యూనిస్టు) పార్టీ నుంచి గుజ్జుల లలిత, స్వతంత్ర అభ్యర్థిగా అర్జున్ చేవిటి నామినేషన్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు తమ నామినేషన్లు అందజేశారు. అలాగే జిల్లాలోని జగ్గయ్యపేట అసెంబ్లీకి టిడిపి అభ్యర్థిగా శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) తరపున ఆయన సోదరుడు సుబ్బారావు, డమ్మీగా శ్రీరామ్ శ్రీదేవి వేశారు. బిఎస్‌పి అభ్యర్థిగా కె.ప్రభుదాస్, నవరంగ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నవీన్ అంబేద్కర్ చింతమల, తెలుగు రాజ్యాధికార సమితి అభ్యర్థిగా జి.రాంబాబు నామినేషన్లు దాఖలు చేశారు. తిరువూరు (ఎస్‌సీ) అసెంబ్లీ నియోజకవర్గానికి వైసిపి అభ్యర్థిగా నల్లగట్ల స్వామిదాస్, విజయవాడ పశ్చిమం నుండి బిజెపి అభ్యర్థిగా సత్యనారాయణ చౌదరి యలమంచిలి (సుజనా చౌదరి), సెంట్రల్ నుండి స్వతంత్ర అభ్యర్థిగా దుగ్గిశెట్టి సుభాషిణి, మైలవరం నుండి స్వతంత్ర అభ్యర్థిగా వల్లభనేని నాగ పవన్‌కుమార్, నందిగామ (ఎస్‌సి) నుండి తెలుగు రాజ్యాధికార సమితి తరపున బి.శ్రీనివాసరావు (జై భీమ్ శ్రీనివాస్), స్వతంత్ర అభ్యర్థిగా సుందరరావు కొత్తపల్లి నామినేషన్లు వేశారు. అలాగే కృష్ణాజిల్లాలో మొత్తం ఐదు నామినేషన్లు దాఖలయ్యాయి. గన్నవరం అసెంబ్లీకి (మిగతా 2లో)

నామినేషన్ అందిస్తున్న వైసిపి తిరువూరు అభ్యర్థి నల్లగట్ల స్వామిదాసు

నామినేషన్ల స్వీకరణ	: ఏప్రిల్ 18 నుండి 25 వరకు
నామినేషన్ల పరిశీలన	: ఏప్రిల్ 26
నామినేషన్ల ఉపసంహరణ	: ఏప్రిల్ 28 వరకు
పోలింగ్ తేదీ	: మే 13
ఓట్ల లెక్కింపు	: జూన్ 4

నామినేషన్ అందిస్తున్న గన్నవరం టిడిపి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు

అగ్నిప్రమాదంలో దగ్ధమవుతున్న కాంప్లెక్స్

షాపింగ్ కాంప్లెక్స్‌లో అగ్నిప్రమాదం

కోటి రూపాయలకుపైగా నష్టం

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలోని ఓ జనరిక్ మందుల గోడౌన్లో గురువారం అగ్నిప్రమాదం జరిగింది. ఎంజి రోడ్డులోని పాత షాపింగ్ కాంప్లెక్స్‌లో ఈ ప్రమాదం జరిగింది. జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి ఎవి శంకర్రావు, బాధితుడు తొండేపి రామారావు తెలిపిన వివరాల ప్రకారం... గవర్నరుపేట బకింగ్ హామ్ పోస్టాఫీసు సమీపంలోని కాంప్లెక్స్‌లో జన ఔషధాల గోడౌన్‌తోపాటు బాంబేడాయింగ్ బెడ్‌షీట్ల షాపు, మరో ఐదు షాపులున్నాయి. ఉదయం 7 గంటల సమయంలో (మిగతా 2లో)

సిఎంపై దాడి కేసులో సతీష్ అరెస్టు, రిమాండ్

నేడు బాబూరావు నామినేషన్

హాజరుకానున్న ఇండియా వేదిక నేతలు

ప్రజాశక్తి - విజయవాడ : కాంగ్రెస్, సిపిఐ, ఆప్, లిబరేషన్, ఆర్‌జెడి, ఇండియా వేదికలోని పార్టీలు, కార్మిక, సామాజిక, ప్రజా సంఘాలు బలపరిచిన సిపిఎం విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ అభ్యర్థి, పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు శుక్రవారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈ సందర్భంగా ఉదయం 10 గంటలకు అజిత్‌సింగ్‌నగర్ పైపుల రోడ్డు సెంటరు నుండి భారీ ప్రదర్శన జరుగుతుంది. ఈ ప్రదర్శన గవర్నరుపేటలోని ఎంబి విజ్ఞాన కేంద్రం వరకూ సాగుతుంది. అనంతరం అక్కడ సభ జరుగుతుంది. ఈకార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర పూర్వ కార్యదర్శి, మాజీ ఎంపి పి.మధు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకష్ణ, మాజీమంత్రి, రైతు సంఘాల సమన్వయ సమితి కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ ఎన్‌టిఆర్ జిల్లా నాయకులు నరహరి శెట్టి నరసింహారావు, మాజీ అధ్యక్షులు వి.గురునాథం, ఆప్ జిల్లా నాయకులు పరమేశ్వరరావు, లిబరేషన్ నాయకులు డి.హరినాథ్, ఆర్‌జెడి నాయకులు, అభ్యర్థి సిహెచ్.బాబూరావు, ఇండియా వేదికలోని ఇతర పార్టీల రాష్ట్ర, జిల్లా నాయకులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొంటారు. అనంతరం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేస్తారు. ఈ మేరకు సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రదర్శన, సభల్లో ప్రజలు, పార్టీ కార్యకర్తలు, మహిళలు, విద్యార్థులు, యువజనులు, శ్రేయోభిలాషులు, కార్మికులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

దశాబ్దాలుగా పరిష్కారానికి నోచని

ఇళ్ల రిజిస్ట్రేషన్ సమస్య

- వామపక్షాల ఆందోళనలతో రిజిస్ట్రేషన్లకు అవకాశం
- సింగ్‌నగర్, పాయకాపురంల్లో వేలాది మందికి ప్రయోజనం
- నిర్లక్ష్యం వహించిన మల్లాది విష్ణు, బొండా ఉమా
- ఇంకా పెండింగ్‌లోనే మరికొన్ని
- ఎన్నికల ముందు మరోసారి హడావుడి

కథనం మధ్య పేజీలో

ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసిన డిల్లీరావు

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించిన ఫారం-1 ఎన్నికల పబ్లిక్ నోటీస్‌ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్, రిటర్నింగ్ అధికారి ఎస్.డిల్లీరావు గురువారం విడుదల చేశారు. అనంతరం కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు. నామినేషన్ దాఖలుకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గురువారం ప్రారంభమైన ఈ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఈనెల 25వ తేదీ వరకు కొనసాగుతుందని, ప్రభుత్వ సెలవు దినాల్లో మినహా మిగిలిన రోజుల్లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తామని వెల్లడించారు. అభ్యర్థులు గరిష్టంగా నాలుగు సెట్ల నామినేషన్లు దాఖలు చేయొచ్చని, గరిష్టంగా రెండు నియోజకవర్గాల నుంచి నామినేషన్లను ఫైల్ చేయవచ్చని తెలిపారు. నామినేషన్ల దాఖలు సమయంలో 100 మీటర్ల పరిధిలో గరిష్టంగా మూడు వాహనాలు మాత్రమే అనుమతిస్తామని, అభ్యర్థితో సహా ఐదుగురు మాత్రమే ఆర్వో కార్యాలయంలోకి అనుమతి ఉంటుందని తెలిపారు.

నామినేషన్ స్వీకరిస్తున్న కలెక్టర్ డిల్లీరావు

'టీచ్‌లైక్ ఏ ఛాంపియన్'ను ఉపాధ్యాయులు చదవాలి

పాఠశాల విద్య ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో : ప్రముఖ విద్యానిపుణులు డౌగ్ లెమోవ్ రాసిన 'టీచ్‌లైక్ ఏ ఛాంపియన్' పుస్తకాన్ని ప్రతి ఉపాధ్యాయుడు చదవాలని పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ ఆదేశించారు. ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రాచుర్యం పొందిన 49 బోధనా పద్ధతులు నేర్చుకునేందుకు అవకాశం కలుగుతుందని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తద్వారా ప్రభావవంతమైన ఉపాధ్యాయుడిగా తమను తాము మార్చుకొని విద్యార్థులకు మరింత గొప్పగా బోధన చేయవచ్చునని వెల్లడించారు. మరింత మెరుగైన, ప్రభావవంతమైన ఉపాధ్యాయుడిగా పేరు తెచ్చుకునేందుకు రాబోయే వేసవి సెలవులు చాలా కీలకమని తెలిపారు. ఈ నెల 23వ తేదితో 2023-24 విద్యాసంవత్సరం ముగుస్తుందని, జూన్ 12 నుంచి కొత్త విద్యాసంవత్సరం ప్రారంభమవుతుందని వివరించారు. ఈ మధ్య ఉండే 47 రోజుల సమయాన్ని విద్యాబోధనలో మెలకువలు నేర్చుకునేందుకు వినియోగించాలని కోరారు.

మొదటి పేజీ తరువాయి

ప్రజల కోసం త్యాగాలు చేసే వారిని గెలిపించండి

సామూహిక అత్యాచారానికి గురైన బాధితులకు అండగా నిలిచినందుకు....ఇలా ప్రజాసమస్యలు, భారాలకు వ్యతిరేకంగా పోరాడిన తనపై గత పదేళ్లలో 63 అక్రమ కేసులు పెట్టారని తెలిపారు. రాజధాని పరిధిలో జరిగిన ఉద్యమాల సందర్భంగా మరో 10 అక్రమ కేసులు మొత్తం 73 కేసులు తనపై వైసిపి, టిడిపి ప్రభుత్వాలు మోపాయని తెలిపారు. వీటిలో ఏ ఒక్క కేసూ తన వ్యక్తిగతమైనది కాదని పేర్కొన్నారు. తనపై మోపిన కేసుల్లో 36 కేసులను కోర్టులు కొట్టేశాయని, వీటిలో సిఆర్‌పిసి 151 ప్రకారం నేరం మోపడానికి ఏ విధమైన అవకాశంలేని 26 కేసులు ఉన్నాయన్నారు. అలాగే రెండు నుండి పదేళ్ల వరకు కోర్టుల చుట్టూ తిప్పి లాభం లేదని 11 కేసులు కొట్టేయబడ్డాయని తెలిపారు. అంతేగాక విజయవాడకు దూరంగా ఉండే కంచికచర్ల, నందిగామ, పమిడిముక్కల తదితర పోలీస్‌స్టేషన్ల చుట్టూ రోజుల తరబడి ఉద్యమకారులను పోలీసులు తిప్పేరని వివరించారు. తనతోపాటు తమ పార్టీలోని నాయకులు, మహిళలు వందలాది మందిపై కూడా అక్రమ కేసులు బనాయించారని తెలిపారు. చివరకు బ్రిటీషు కాలం నాటి సెక్షన్లను కూడా ఈ ప్రభుత్వాలు తమపై నమోదు చేశాయని పేర్కొన్నారు. పౌర హక్కులు, పౌరసమాజం అనే అంశాలను అజెండాగా చేసుకొని తాము ఉద్యమాలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రజలకు భారంగా తయారైన చెత్త పన్ను ఎత్తేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా అంగన్వాడీలు, మున్సిపల్, ఇతర రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికుల వేతనాలు పెంచాలని, వారి సమస్యలను పరిష్కరించాలని బాబూరావు కోరారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ ఆయా తరగతుల ప్రజలతో పాటు ఉద్యోగ, కార్మికుల సంక్షేమం, వారి హక్కుల కోసం నిరంతరం శ్రమిస్తున్న బాబూరావును గెలిపించాలని ఓటర్లుకు విజ్ఞప్తి చేశారు.

షాపింగ్ కాంప్లెక్స్‌లో అగ్నిప్రమాదం

విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా కాంప్లెక్స్‌లో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. దీంతో ఈ కాంప్లెక్స్‌లో మొత్తం ఆరు దుకాణాల్లోని జనరిక్ మందులు, బాంబేడాయింగ్ బెడ్ షీట్లు, ఇతర వస్త్రాలు, ఆఫీసు ఫర్నీచర్ అగ్నికి ఆహుతయ్యాయి. షాపుల వెనుక వైపు ఉన్న గోడౌన్లో సరుకు కూడా పూర్తిగా కాలిపోయింది. ప్రమాదం జరిగిన విషయం తెలుసుకుని విజయవాడలోని ఐదు, గన్నవరం, మైలవరం, ఉయ్యూరు ప్రాంతాల్లోని మరో మూడు అగ్నిమాపక యంత్రాలు, 50 మందికి పైగా సిబ్బంది వచ్చి మంటలను అదుపుచేశారు. మంటలను అదుపు చేసేందుకు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. సుమారు కోటి రూపాయల వరకు నష్టం వాటిల్లినట్లు అంచనా.

ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

టిడిపి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు రెండు సెట్ల నామినేషన్లు, డమ్మీగా యార్లగడ్డ జ్ఞానేశ్వరి ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. పామర్రుకు టిడిపి అభ్యర్థి వర్ల కుమార్ రాజా ఒక సెట్, మచిలీపట్నం అసెంబ్లీకి పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థి వక్కలగడ్డ పావని ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు.

సెంట్రల్‌లో తొలి రోజు ఒక నామినేషన్

ప్రజాశక్తి-విజయవాడ

విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా దుగ్గిశెట్టి సుభాషిణి తన నామినేషన్ పత్రాలను విఎంసి ప్రధాన కార్యాలయంలో నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, విఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌కు గురువారం అందజేశారు.

NAME CHANGE

I,Joshyulu Sai Kiran Kumar S/o Josyula Ram MohanaRao R/o D.No.43-141-28, Ganesh street , Pipula Road , 3rdCross road Ajit Sighnagar, Vijayawada, NTR dt, A.P India - 520015. have changed my name from JOSHYULA SAI KIRAN KUMAR to JOSYULA SAI KIRAN KUMAR on vide affidavit dated 15-04-2024 before Notary.

నోటీసు
మహారాజశ్రీ గుంటూరు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో
యం.వి.ఒ.పి.నెం: 1253/2022

బిట్వీన్:
జాలాది పూర్ణచంద్రరావు ...... పిటీషనరు
మరియు
ముద్దంగుల గోపి వగైరా ..... రెస్పాండెంట్లు
టు,
R-2: డేరంగుల మంజులనాథ్, తండ్రి.వెంకట రమణప్ప, నివాసం.డోర్ నెం.17-30, ఫెర్రీ, ఇబ్రహీంపట్టణం గ్రామ & మండలం, కృష్ణా జిల్లా. (లారీ ఓనర్, నెం: AP 39 TD 5225).

పై నెంబరు O.P లో పిటీషనరు యాక్సిడెంట్‌కు నష్టపరిహారము కోరుచూ పిటీషన్ దాఖలు చేయగా సదరు O.P.లో 2వ రెస్పాండెంట్ అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్త పత్రిక ద్వారా మీకు తెయజేయమని ది:03-05-2024 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ.గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:03-05-2024

అబిద్ ఆలీ ఖాన్ పఠాన్,
పిటీషనరు తరపు అడ్వకేట్,
గుంటూరు.

IN THE COURT OF THE HON□BLE XIV ADDITIONAL DISTRICT AND ADDITIONAL FAMILY COURT JUDGE AT VIJAYAWADA
M.H.O.P. No. 20 of 2024

Between:
Nandam Kamala ..... Petitioner
And
Nil. .... Respondent

GENERAL NOTICE

Please take notice that the above petition filed by the petitioner- maternal aunt before the Hon□ble court seeking for the relief of to appoint her as the Guardian of her mentally disabled sister□s son □Parvatham Venkata Satya Sai Ram□for person and property in respect of the amount lying in the credit of the saving account of his personal account and parents account. The above petition is stands posted to 03.05.2024 calling for objections. Hence anyone have any objection with regard to the above petitioner□s relief they may appear by inperson or through an advocate on 03.05.2024 at 10.30 am onwards before the Hon□ble court and filed their objections, if any failing which the matter will be decided by the Hon□ble court as per Law.

//By order//

Date of Hearing: 03.05. 2024 at 10.30 am.
Mathi Syam, M.com, LL.B,
Mathi Nalini,
Advocates,
D.No. 30-9-7, FF2, AB Homes,
Namburi Vari Street, Durga Agraharam, VIJAYAWADA-2.
Cell : 9297051666.

NAME CHANGE

I,Mohammad Gayaz, S/o Mohammad Masthan R/o D.No.2-82,Kandulapadu, H.Mutyalampadu Post, G.Konduru Mandal, NTR dt, A.P India - 521229. have changed my name from MOHAMMAD GAYAZ to MOHAMMAD GAYAJ on vide affidavit dated 18-04-2024 before Notary.

జనరల్ నోటీసు ప్రకటన
శ్రీ గుడివాడ ప్రిన్సిపల్ సివిల్‌జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు, గుడివాడ
S.C.O.P. 3/2024

Between :
1) Kandukuri Manikyamba W/o Hanumantha Rao, Hindu, aged about 70 years, R/o D.No. 16/57, S.N.Puram, Gudivada.
2) Kothapalli Krishna Kumari, W/o Sai Kutumba Rao, Hindu, aged about 57 years, R/o D.No. 15/206, S.N. Puram, Gudivada. Krishna District.
3) Ambadapudi Srivalli, w/o Pradeep, Hindu, aged about 32 years, R/o D.No. 27-4-10/1, DNR College Road, Bhimavaram, WG district.
4) Ambadapudi Sri Kusuma Kumari, W/o Teja Srinivas, Hindu, aged about 34 years, R/o Vijayawada, NTR Colony, krishna Dist.
.... Petitioners
AND
Union Bank of India. Rep by its Branch Manager, Gudivada .... Respondent

పై నెంబరు పిటీషన్‌లోని 1 టు 2 పిటీషనర్లకు తల్లి 3 టు 4 పిటీషనర్లకు అమ్మమ్మ గారు అయిన లంక వరలక్ష్మమ్మ గారు ది. 16-4-2020 తేదీన Intestat గా చనిపోయినారు. లంక వరలక్ష్మమ్మకు చెందిన గుడివాడ Andhra Bank Now Union Bank of India లో 1) FDR A/c No. 14620100094778 నెంబరున Amount Rs. 1,00,000/- డిపాజిట్ తేది : 28-8-2015వ తేదీ డిపాజిట్ చేయబడినది. (2) ది. 6-8-2016వ తేదీన పై బ్యాంక్‌లో FDR A/c No. 014620100103845న డిపాజిట్ చేయగా maturet Amount Rs. 3,13,609/- లు వుండివున్నది. (3) ది.2-11-2016వ తేదీన పై బ్యాంకులో FDR A/c No. 0146201000106596 నెంబరునకు Rs.1,50,000/- లకు మెచ్యూరిటీ అయివున్నది. (4) ది.1-8-2018వ తేదీన పై బ్యాంకులో 014620100118971 A/C నెంబరున Matured Rs.1,71,964/- లు వుండివున్నది. (5) పై బ్యాంకులో ది. 15-9-2018వ తేదీన FDR A/c No. 014620100119457 నెంబరున Matured amount Rs. 2,74,709/- మరియు పై బ్యాంకులో S.B. A/c No. 014610011020407 నెంబరున Rs.90,530.29/-పై. వెరశి మొత్తం రూ. 11,00,812.29/-లు లంక వరలక్ష్మమ్మ గార్కి రావలసివున్నది. దరిమిలా పైన తెలిపిన బ్యాంకులో వరలక్ష్మమ్మ గారికి చెందిన మొత్తము రూ. 11,00,812.29/-లు 1 to 4 పిటీషనర్లకు మాత్రమే చెందవలసి వున్నది. లంక వరలక్ష్మమ్మ మరియు వీరి భర్త లంక శ్రీశైలపతి గారులకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు అయివున్నారు. లంక వరలక్ష్మమ్మ గారి భర్త గారు శ్రీశైలపతి శాస్త్రి గారు ది. 22-12-1992వ తేదీన చనిపోయినారు. లంక వరలక్ష్మమ్మ గారి 2వ కుమార్తె 3 టు 4 పిటీషనర్లకు తల్లిగారు అయిన అంబడిపూడి లక్ష్మికుమారిగారు ది. 20-5-2021 వ తేదీన Intestatగా చనిపోయినారు. వీరి భర్తగారు అయిన అంబడిపూడి ఆంజనేయులు గారు ది.29-11-2011వతేదీన చనిపోయినారు. లంక వరలక్ష్మమ్మగారి పెద్దకుమారుడు లంక అంబయ్య శాస్త్రి గారు అవివాహితుడుగా ది. 9-5-2021వ తేదీన చనిపోయినాడు. 2వ కుమారుడు లంక శ్రీనివాస శర్మ ది. 17-1-2018వ తేదీన, వీరి భార్య లంక సరోజగారు సంతానం లేకుండా 6-8-2020న చనిపోయినది. కనుక వరలక్ష్మమ్మ గార్కి కుమార్తెలు 1, 2 పిటీషనర్లు, 3, 4 పిటీషనర్లు మనవరాళ్ళు వారసులైనందున పైన తెలిపిన రూ. 11,00,812.29 లు సొమ్ముకు S.C.O.P దాఖలు చేయగా జనరల్ నోటీసు నిమిత్తం ది. 7-5-2024వ తేదీకి వాయిదా వున్నది. వాయిదా రోజు ఉదయం 10-30 గం.లకు పైన S.C.O.P ను గూర్చి ఎవరికైనా అభ్యంతరములు వున్న యెడల స్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గానీ పై కోర్టువారి యెదుట హాజరై ఆక్షేపణలు తెలుపు కొనవలెను. లేనియెడల పరోక్షమందు తీర్మానించ బడునని ఇందుమూలంగా తెలియపర్చడమైనది.

వాయిదాతేది: 7-5-2024
గుడివాడ. **కె.వి.రామయ్య**
15-4-2024 **అడ్వకేట్ ఫర్ పిటీషనర్స్**

CHANGE OF NAME

I, **VENKATA LAXMI SURISETTY** (Old Name) D/o.KOTESWARA RAO, Resident of D.No: 9-14, Telaprolu, Krishna District, A.P □ 521109., I have changed my name as (New Name) SALI VENKATA LAKSHMI **W/o.CHINTAIAH RAJU.** Hereafter my name is known as **SALI VENKATA LAKSHMI** (New Name) **W/o.CHINTAIAH RAJU**

CHANGE OF NAME

I, **KESANI SREENIVAS** (Old Name) S/o. SUBBA RAO, Resident of D.No: 1-24, Gudapadu, Movva Mandal, Krishna District, A.P - 521135., I have changed my name as **KESANI SRINIVAS S/o. SUBBA RAO** (New Name). Hereafter my name is known as **KESANI SRINIVAS** (New Name) **S/o. SUBBA RAO** .

మహారాజశ్రీ కృష్ణా జిల్లా 15వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, నూజివీడు
ఓ.యస్. నెం. 15/2022

బిట్వీన్:
మోతుకూరి వెంకటేశ్వరరావు (రిప్రజెంటెడ్ బై జి.పి.ఏ. హోల్డర్ యమ్.వెంకట కృష్ణారావు)
-వాది
మరియు
మాచినేని కోటేశ్వరరావు, వగైరా
-ప్రతివాదులు

టూ:
ప్రతివాదులు నెం.1, 13

1. కృష్ణా జిల్లా, ప్రస్తుతం యన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ పట్టణం, 1వ లైను, ఆర్.టి.సి. కాలనీ, సాయిబాబా గుడి రోడ్డు, ఫ్లాట్ నెం.3, ప్రస్తుతం విజయవాడ పట్టణం, విద్యుత్ కాలనీ, ఫ్లాట్ నెం.6 కాపురస్తులు మాచినేని వెంకట రత్నం గారి కుమారుడు కోటేశ్వరరావు.
2. కృష్ణా జిల్లా, ప్రస్తుతం యన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ పట్టణం, గురునానక్ కాలనీ, గురద్వార్ రోడ్డు, విజయభాస్కర శర్మ రెసిడెన్సీ, ఫ్లాట్ నెం. 102, డోర్ నెం. 54-20-3/23 కాపురస్తులు మాగంటి వెంకట కృష్ణప్రాద్ గారి కుమారుడు అజయ్ చౌదరి.

పై నెంబరు దావాలో ప్రతివాదులు నెం.1 మరియు 13 అయిన మీరు పైన పేర్కొనిన శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు అగుటకు గానూ **ది. 25-04-2024వ తేదీన వాయిదా వున్నది. సదరు తేదీన ఉదయం 10.30 ని॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, లేదా మీ న్యాయవాది ద్వారా గాని హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షము నందు తీర్మానించుదురు.

దేవినేని సూర్యనాథ్
నూజివీడు అడ్వకేట్, నూజివీడు
ది.26-03-2024 సెల్: 9440375789

మహారాజశ్రీ కృష్ణా జిల్లా 15వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, నూజివీడు
ఐ.ఎ. నెం. 641/2022 ఇన్
ఓ.యస్. నెం. 15/2022

బిట్వీన్:
మోతుకూరి వెంకటేశ్వరరావు (రిప్రజెంటెడ్ బై జి.పి.ఏ. హోల్డర్ యమ్.వెంకట కృష్ణారావు)
-పిటీషనర్/వాది
మరియు
మాచినేని కోటేశ్వరరావు, వగైరా
-రెస్పాండెంట్స్/ ప్రతివాదులు

టూ:
రెస్పాండెంట్ నెం.1, 13

1. కృష్ణా జిల్లా, ప్రస్తుతం యన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ పట్టణం, 1వ లైను, ఆర్.టి.సి. కాలనీ, సాయిబాబా గుడి రోడ్డు, ఫ్లాట్ నెం.3, ప్రస్తుతం విజయవాడ పట్టణం, విద్యుత్ కాలనీ, ఫ్లాట్ నెం.6 కాపురస్తులు మాచినేని వెంకట రత్నం గారి కుమారుడు కోటేశ్వరరావు.
2. కృష్ణా జిల్లా, ప్రస్తుతం యన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ పట్టణం, గురునానక్ కాలనీ, గురద్వార్ రోడ్డు, విజయభాస్కర శర్మ రెసిడెన్సీ, ఫ్లాట్ నెం. 102, డోర్ నెం. 54-20-3/23 కాపురస్తులు మాగంటి వెంకట కృష్ణప్రాద్ గారి కుమారుడు అజయ్ చౌదరి.

పై నెంబరు పిటీషన్‌లో రెస్పాండెంట్ నెం.1 మరియు 13 అయిన మీరు పైన పేర్కొనిన శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు అగుటకు గానూ **ది. 25-04-2024వ తేదీన వాయిదా వున్నది. సదరు తేదీన ఉదయం 10.30 ని॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, లేదా మీ న్యాయవాది ద్వారా గాని హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షము నందు తీర్మానించుదురు.

దేవినేని సూర్యనాథ్
నూజివీడు అడ్వకేట్, నూజివీడు
ది.26-03-2024 సెల్: 9440375789

పిహెచ్‌సిల్లో 63 సేవలను ఉపయోగించుకోవాలి

డిఎంహెచ్ఒ గీతాబాయి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

జిల్లాలోని నిడుమోలు, మరియు నిమ్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిని డాక్టర్ జి. గీతాబాయి గురువారం ఆకస్మికంగా సందర్శించారు. నిడు మోలులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న భవన నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రోగులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. ముఖ్యంగా ప్రజలు రోగనిర్ధారణ కొరకు వారి సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అందుబాటులో ఉన్న 63 రకాల వైద్య పరీక్షలను ఉపయోగించుకోవాల్సినదిగా సూచించారు. మధుమేహం ,రక్తపోటు ,మూత్ర పరీక్షలు చేయించుకొని వ్యాధులను ప్రాథమిక దశలో గుర్తించి తగిన వైద్య సేవలను పొందాలన్నారు. ప్రత్యేకంగా ఎకో మరియు ఈసీజీ పరీక్షల కొరకు నిర్దేశించబడిన ఆధునిక వైద్య పరికరాలను ఉపయోగించుకొని గుండె సమస్యలను ముందుగా గుర్తించి తగిన వైద్య సేవలు, సలహాలు పొందాలని ప్రజలకు తెలియజేసారు. ప్రజలందరూ కూడా వారికి సమీపంలో ఉన్న గ్రామీణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు ఆయుష్మాన్ భారత్ ప్రోగ్రామ్ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య మందిర్ కేంద్రాల ద్వారా అవసరమైన వైద్యారోగ్య సేవలను పొందాలన్నారు.వైద్యారోగ్య సేవల వినియోగం కొరకు ప్రతి ఆరోగ్య కేంద్రం నందు కావలసిన 172 రకాల మందులు, యాంటీబయటిక్స్, వ్యాధి నిరోధక టీకాలు పూర్తిస్థాయిలోఅందుబాటు లో ఉన్నట్లుగా తెలిపారు.ఈ సందర్భంగా వైద్యులను, సిబ్బందిని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో అమలు చేస్తున్న వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరుపై సమీక్ష సమావేశమును నిర్వహించారు.అలాగే ఆసుపత్రి ఆవరణ పరిశుభ్రత మరియు నిర్వహణ పై సంతృప్తి వ్యక్తం చేశారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని వచ్చిన రోగులకు మంచినీటి వసతి ఏర్పాట్లు చేయలన్నారు. ఈ కార్యక్రమంలో నిడుమోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఏ, సాయికిరణ్, నిమ్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రవిరాం తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలిస్తున్న డిఎంహెచ్ఒ గీతాబాయి

ఉపాధి హామీ నిర్వీర్యానికి కుట్ర

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పవన్‌కుమార్

ప్రజాశక్తి-ఉంగుటూరు: ఉపాధి హామీ చట్టం నిర్వీర్యానికి కుట్ర చేస్తున్న బిజెపిని దానికి వంత పాడే పార్టీల ఓటమే లక్ష్యంగా వ్యవసాయ కార్మికులు ఓటు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.పవన్‌కుమార్ కోరారు. గురువారం మండలంలోని వేంపాడు, నందమూరు గ్రామాల్లో ఉపాధి కూలీలను పని ప్రదేశాల్లో కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు 2004లో వామపక్షాల మద్దతుతో ఏర్పడిన యుపిఏ 1 ప్రభుత్వం తో కనీస ఉమ్మడి కార్యక్రమంలో భాగంగా (కామన్ మినిమం ప్రోగ్రాం) ద్వారా జాతీయ గ్రామీణ ఉపాధి చట్టం, సమాచార హక్కు చట్టం లాంటి వాటిని సాధించగలిగామని అన్నారు. అలాంటి ఉపాధిహామీ చట్టానికి మూడు లక్షల కోట్లు ఖర్చు చేయవలసి ఉండగా నామమాత్రంగా 86 వేల కోట్లు మాత్రమే కేటాయించి దేశంలో ఉన్న కోటి ఇరవై లక్షల మంది కూలీలను దగాచేస్తున్న బిజెపి కి ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. ఈ చట్టం అమలులో ఉంది కనుక గ్రామాలలో వలసలు ఆగాయని పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించుకోగలుగుతున్నామని ఇలాంటి చట్టానికి అండగా నిలబడి పోరాటాల్లో ప్రధాన పాత్ర పోషిస్తున్న సిపిఎం అభ్యర్థి కళ్లం వెంకటేశ్వరరావును గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు అజ్మీరా వెంకటేశ్వరరావు, సంస్థను, సామ్రాజ్యం, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కార్మికులతో మాట్లాడుతున్న పవన్‌కుమార్

గుడివాడ రూరల్: ఉపాధి కూల పని దినాలు పెంచి వేతనం రూ.600 ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకురాలు పి.రజని డిమాండ్ చేశారు. గురువారం చౌటపల్లిలో ఉపాధి కూలీలు పని చేసే ప్రాంతాన్ని ఆమె పరిశీలించి వారితో మాట్లాడారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని పని చేసే ప్రాంతంలో టెంట్లు, మంచినీరు, మజ్జిగ, ఎమర్జెన్సీ కిట్లు ఏర్పాటు చెయ్యాలన్నారు. ప్రభుత్వం ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడుస్తూ బడ్జెట్లో ఏడాది ఏడాది నిధులు తగ్గిస్తుందని, వారం వారం కూలీలకు వేతనాలు ఇవ్వాలని లేని పక్షంలో పోరాటం ద్వారా ప్రభుత్వం దిగి వచ్చేటట్టు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరమ్మ, నాగలక్ష్మి, సుబ్బమ్మ, శ్రీనివాసు, రమేషు, వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

పెట్రేగిపోతున్న కాల్‌మనీ వ్యాపారులు

- రోజువారి కూలీలే లక్ష్యం
- పట్టించుకోని పోలీసులు

ప్రజాశక్తి-పెడన

పెడన పట్టంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో కాల్‌మనీ వ్యాపారస్తులు పేట్రేగిపోతున్నారు. అధిక వడ్డీలకు డబ్బులు ఇచ్చి ముక్కు పిండి మరీ వసూలు చేస్తున్నారు. దీంతో సామాన్య, మధ్యతరగతి, నిరుపేదలు తీవ్ర మనస్తాపానికి గురవుతున్నారు. పట్టణ పరిధిలోని పలువురు బడా బాబులు పట్టణాలతో పాటు రూరల్ ప్రాంతాల్లోని గ్రామాలకు ప్రతిరోజు ఆయా గ్రామాల్లోకి వెళ్లి ఎలాంటి ఆధారాలు లేకపోయినా డబ్బులు ఇస్తామంటూ ఆశ చూపిస్తున్నారు. దీంతో ఇబ్బందుల్లో ఉన్న వారు, పనులు లేకుండా వస్తులు ఉంటున్న రోజువారి కూలీలు బడాబాబుల వద్ద నుంచి డబ్బులు తీసుకుంటున్నారు. ఇదే అదునుగా భావించి ఐదు నుంచి పది రూపాయలు వడ్డీకి ఎలాంటి పత్రాలు లేకుండా పదివేల నుంచి లక్ష రూపాయలు వరకు డబ్బులు ఇస్తున్నారు. వీటిని వారం వారం తిరిగి చెల్లించేలా ఒప్పందం కుదుర్చుకుంటున్నారు. దీంతో కూలీ నాలీ చేసుకుని బ్రతికే పేదలు కూడా డబ్బులు తీసుకుంటున్నారు. మరోవైపు వ్యవసాయ పనులు అలాగే పట్టణంలోని చేనేత, కలంకారి పనులు లేకపోవడంతో వీరికి చెల్లించలేని పరిస్థితి ఏర్పడిందని పలువురు వాపోతున్నారు. అయితే కచ్చితంగా కట్టాల్సిందేనని ఆ వ్యాపారులు వత్తిళ్ళ తీసుకురావడంతో చేసేది లేక ఇంటి వద్ద ఉన్న సైకిళ్ళు, మోటార్ సైకిల్ పాటు పలు వాహనాలు తాకట్టులు పెట్టి మరి కట్టాల్సి వస్తుందని బోరున విలపిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పనులు లేకపోవడం డబ్బులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఇలాంటి సమయంలో కొద్ది రోజులు ఆగాలని వివరించిన సదరు వ్యాపారస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ గొడవలకు దిగుతున్నారని చెబుతున్నారు. ముందుందు ఇలాగే కొనసాగితే ఆత్మహత్యలే శరణ్యమని బోరున విలపిస్తున్నారు.

పట్టించుకోని పోలీసులు

పట్నంలోని బడా బాబులు పట్టణ, రూరల్ ప్రాంతాల్లోని రోజువారి, వారానికి ఒకసారి డబ్బులు ఇచ్చి వడ్డీ రూపంలో పీకుతున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా అధిక వడ్డీకి వ్యాపారం చేస్తున్న వారిపై పోలీసులు దృష్టి సారించకపోవడం గమనార్హం. గతంలో పలువురు చేనేత కార్మికులు, వ్యవసాయ కూలీలు ఈ కాల్ మనీల వేధింపులు తాళలేక ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు ఉన్నాయి. అయితే అప్పట్లో పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాలతో కొంతమేరకు వీటిని నివారించారు. మళ్లీ గత ఆరు నెలలుగా పునర్వతం కావడంతో బడా బాబులు పేట్రేగి పోతున్నారు. ఇప్పటికైనా పోలీసు ఉన్నత అధికారులు స్పందించి కాల్ మనీల ఆగడాలను అరికట్టాలని బాధిత కుటుంబాలు వేడుకుంటున్నారు. ఇదిలా ఉండగా పట్నంలోని బ్రహ్మపురం, రామలక్ష్మణ కాలనీ, మఠంవీధి, కొత్తపేట ప్రాంతాల్లో కాల్ మనీ వ్యాపారస్తులు అధికంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా పోలీసు ఉన్నత అధికారులు స్పందించి వీరందరికీ కౌన్సెలింగ్ ఇప్పించి సొమ్ము తీసుకున్న వారికి కొంత సమయం కేటాయించాలని బాధితులు కోరుకుంటున్నారు.



గ్యాస్ పైప్‌లైన్‌లో మంటలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: మండలంలోని ముదినేపల్లి వెళ్లే రహదారిలో విన్నకోట గ్రామం సమీపంలో గురువారం సాయంత్రం మెగా గ్యాస్ పైప్‌లైన్ మాన్యువల్‌లో మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న గుడివాడ అగ్నిమాపక సిబ్బంది, గుడ్లవల్లేరు పోలీస్ స్టేషన్ సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. వాహన చోదకులు గ్రామస్తులు మంటలను చూసి భయభ్రాంతులకు గురయ్యారు. అగ్నిమాపక సిబ్బంది సమయానికి రాకుంటే భారీ ప్రమాదం జరిగి ఉండేదని చెబుతున్నారు.

శివరామకృష్ణ క్షేత్రానికి విరాళం

ప్రజాశక్తి-కోడూరు: కోడూరులోని శివరామకృష్ణ క్షేత్రం పునర్నిర్మాణంలో భాగంగా భారీ బడ్జెట్‌తో పూర్తి గ్రానైట్‌తో నిర్మిస్తున్న శివరామకృష్ణ క్షేత్రానికి అల్లంశెట్టి రాజేంద్రప్రసాద్ లక్ష్మీ దుర్గ దంపతులు, అల్లంశెట్టి నందకిషోర్ సుమప్రియ దంపతులు మరియు కుటుంబ సభ్యులు లక్షా వెయ్యి నూట పదహార రూపాయల విరాళాన్ని కమిటీ సభ్యులకు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు అన్నం వెంకట సుబ్బారావు, బూరగడ్డ హరినాద్ బాబు, జూపూడి సుభాష్ చంద్రబోస్, బడే భావన్నారాయణ, అన్నం శివరామకృష్ణ, ఉల్లి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

మోడీని గద్దె దించే వరకు పోరాడతాం

కాంగ్రెస్, వామపక్షాల సమావేశంలో వక్తలు

ప్రజాశక్తి-పెడన: ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కేంద్రంలోని మోడీని గద్దె దించే వరకూ పోరాడతామని పలువురు వక్తలు అన్నారు. కాంగ్రెస్ పార్టీ పెడన అభ్యర్థి నాగరాజు విజయాన్ని కాంక్షిస్తూ గురువారం స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్, వామపక్షాల నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ, సిపిఎం పార్టీల నాయకులు సమావేశం నిర్వహించారు. సిపిఎం పట్టణ సీనియర్ నాయకులు సర్జా నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ, చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ముగ్గురూ కలిసి దేశాన్ని దోచుకోవడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఇప్పటికే దేశంలోని పలు ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు కట్టబెట్టారన్నారు. వైఎస్ జగన్ సహాయంతో రాష్ట్రాన్ని గత ఐదేళ్ల నుంచి నిలువు దోపిడీ చేశారని మోడీపై విరుచుకుపడ్డారు. ఇప్పుడు చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లను అడ్డంపెట్టుకుని మరోసారి దోచుకోవాలని ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. అభ్యర్థి నాగరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే నియోజవర్గం అభివృద్ధి చెందిందన్నారు. గత ఐదేళ్లుగా మైనింగ్ మాఫియాకు నియోజకవర్గం అడ్డాగా నిలిచిందన్నారు. జగన్ పరిపాలనలో మూడుసార్లు ఆర్టీసీ బస్ ఛార్జీలు, తొమ్మిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారన్నారు. సామాన్య మానవుడు విద్యుత్ బిల్లులు చెల్లించాలంటే అప్పులు చేయాల్సిన దౌర్భాగ్య పరిస్థితి దాపురించిందన్నారు. ఈ సమావేశంలో సిపిఎం పట్టణ నాయకులు గోరు రాజు, గంగాధర్, పేరుశెట్టి విశ్వనాథం, సజ్జ మూర్తిరాజు, మండల ప్రధాన కార్యదర్శి పంచల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాగరాజు

ప్రజాశక్తి
www.prajasakti.com
కృష్ణాజిల్లా
శుక్రవారం
19 ఏప్రిల్ 2024

కృష్ణాజిల్లాలో తొలిరోజు ఐదు నామినేషన్లు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

కృష్ణాజిల్లాలో నామినేషన్ల స్వీకరణ తొలిరోజు గురువారం మొత్తం ఐదు నామినేషన్లు దాఖలయ్యాయి. గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గానికి మూడు, మచిలీపట్నం, పామర్రు అసెంబ్లీ నియోజకవర్గాలకు ఒక్కొక్క నామినేషన్ చొప్పున దాఖలయ్యాయని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గం నుండి యార్లగడ్డ వెంకట్రావు (టిడిపి) రెండు సెట్ల నామినేషన్లు, యార్లగడ్డ జ్ఞానేశ్వరి (టిడిపి) తరపున ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారని, మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గం నుండి వక్కలగడ్డ పావని పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా తరపున ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారని, పామర్రు నియోజకవర్గం నుండి టిడిపి అభ్యర్థి వర్ల కుమార్ రాజా ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారని తెలిపారు.

పిరమిడ్ అభ్యర్థి నామినేషన్

పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా మచిలీపట్నం అసెంబ్లీ అభ్యర్థినిగా స్థానిక ఇంగ్లీష్ పాలెంకు చెందిన వక్కలగడ్డ పావని గురువారం నామినేషన్ దాఖలు చేశారు. కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ఆర్ఓ కార్యాలయంలో ఆర్ఓ ఎం.వాణికి నామినేషన్ పత్రాలను అందించారు. అనంతరం ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ సత్యమేవ జయతే నినాదంతో ప్రజలకు తన వంతు సేవ చేయడానికి పోటీ చేస్తున్నట్లు తెలిపారు.

నామినేషన్ దాఖలు చేస్తున్న వర్ల కుమార్‌రాజా

యార్లగడ్డ నామినేషన్

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం నియోజకవర్గ టిడిపి కూటమి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు గురువారం నామినేషన్ వేశారు. గన్నవరం నియోజకవర్గ ఎన్నికల కార్యాలయంలో ఎన్నికల అధికారి గీతాంజలి శర్మకు రెండు సెట్ల నామినేషన్ పత్రాలను అందచేశారు. వెంకట్రావును పరిమి అజయ్ కుమార్, కొల్లా ఆనంద్ ప్రతిపాదిస్తూ నామినేషన్ పత్రాలపై సంతకాలు చేశారు. యార్లగడ్డకు డమ్మీ అభ్యర్థిగా వెంకట్రావు సతీమణి జ్ఞానేశ్వరి ఒక సెట్ నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారికి అందించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మీడియాతో మాట్లాడుతూ గన్నవరంలో కుటమి నాయకులు, కార్యకర్తల మద్దతుతో విజయం సాధిస్తానని తెలిపారు. కూటమి శ్రేణులు, గన్నవరం అభివృద్ధిని కాంక్షించే తటస్థులు తనకు ఓట్లు వేసి గెలిపిస్తారన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు. ఈ నెల 25వ తేదీ ఉదయం 11 గంటలకు కూటమి నాయకులు, కార్యకర్తలు భారీ జనసందోహం నడుమ మరో సెట్ నామినేషన్ దాఖలు చేస్తామన్నారు.

ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించండి

గన్నవరం నియోజకవర్గ అభ్యర్థి కళ్లం వెంకటేశ్వరరావు

ఓటర్లను కలిసి ఓట్లు అభ్యర్థిస్తున్న సిపిఎం అభ్యర్థి కళ్లం వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-గన్నవరం

ప్రజా సమస్యలు పరిష్కరించబడాలంటే రానున్న ఎన్నికల్లో ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని ఇండియా వేదిక బలపరిచిన గన్నవరం నియోజకవర్గ సిపిఎం అభ్యర్థి కళ్లం వెంకటేశ్వరరావు కోరారు. గురువారం ఆయన నియోజకవర్గంలోని దావాజీగూడెం, అజ్జంపూడి గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి ప్రజలను కలుసుకొని ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా సిపిఎం గన్నవరం మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై అసెంబ్లీలో ప్రశ్నించేందుకు ఎర్రజెండా అభ్యర్థులను గెలిపించాలన్నారు. నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో జిడిపి రేటు పడిపోయిందని విమర్శించారు. మత రాజ్య స్థాపన కోసం ముస్లిం మైనార్టీలు, క్రైస్తవుల మీద దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. దేశంలో ఉన్న పరిశ్రమలన్నీ మూతపడ్డాయని, పోరాడి సాధించుకున్న 40 లేబర్ చట్టాలు నాలుగు లేబర్ కోడ్లుగా మార్చి వేశారని ధ్వజమెత్తారు. మోదీ ఒక్క పరిశ్రమ కూడా నిర్మించలేదని, కానీ తన అనుయాయులకు పోర్టులు, రైల్వేలు, టెలికం, ఆఖరుకు విశాఖ ఉక్కు పరిశ్రమను గుజరాత్ పెట్టుబడిదారులకు దోచిపెడుతున్నారని తెలిపారు. సిపిఎం మండల నాయకులు మీరాఖాన్ మాట్లాడుతూ మైనార్టీలకు రక్షణ ఉండాలంటే, అధిక ధరలు తగ్గాలంటే, రాజ్యాంగం రక్షించబడాలంటే, అమరావతి రాజధానిగా ఉండాలంటే ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో సిపిఎం గుర్తు సుత్తి, కొడవలి, నక్షత్రంకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి బడుగు మరియదాస్ మాట్లాడుతూ మతసామరస్యాన్ని కాపాడాలన్నా, లౌకిక రాజ్యాంగాన్ని రక్షించుకోవాలన్నా, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలన్నా ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కడవకొల్లు రామరాజు, వెంకటేశ్వరరావు, బాజీ తదితరులు పాల్గొన్నారు.

పేదల పక్షపాతి, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేసే ఎర్రజెండా అభ్యర్థి కళ్ళం వెంకటేశ్వరరావుకు ప్రజలంతా మద్దతుగా నిలవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అవుతు రాంబాబు అన్నారు. గురువారం గన్నవరం నియోజకవర్గ పరిధిలోని విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామంలో కాంగ్రెస్ వేదిక బలపరిచిన సిపిఎం అభ్యర్థి కళ్లం వెంకటేశ్వరరావును గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని కాంగ్రెస్, సిపిఎం నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలో ఈ నాలుగేళ్లలో అభివృద్ధి అసలు జరగలేదన్నారు. ఇసుక రేటు విపరీతంగా పెరిగిపోవడం వల్ల భవన నిర్మాణాలు ఆగిపోయి కార్మికులకు పనులు లేకుండా పోయినట్లు చెప్పారు. ఈ సమస్య వైసిపి, టిడిపిలకు పట్టలేదన్నారు. కానీ ఈ ఎన్నికల్లో తమకు ఓట్లు వేయాలని వస్తున్నారని వారిని ప్రజలు ప్రశ్నించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటరెడ్డి, కోటేశ్వరరావు, ప్రసాద్, మాతంగి ఆంజనేయులు, మాదు దుర్గారావు పాల్గొన్నారు. రామవరప్పాడు గ్రామంలో జరిగిన ప్రచారంలో ముజఫర్ అహ్మద్, శ్రీరాములు, మూర్తి, నారాయణ, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ రూరల్ నున్నలో ఇండియా వేదిక నాయకుల ప్రచారం

దశాబ్దాలుగా పరిష్కారానికి నోచని
ఇళ్ల రిజిస్ట్రేషన్ సమస్య



- వామపక్షాల ఆందోళనలతో రిజిస్ట్రేషన్లకు అవకాశం
- సింగ్‌నగర్, పాయకాపురంల్లో వేలాది మందికి ప్రయోజనం
- నిర్లక్ష్యం వహించిన మల్లాది విష్ణు, బొండా ఉమా
- ఇంకా పెండింగ్‌లోనే మరికొన్ని
- ఎన్నికల ముందు మరోసారి హడావుడి

విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ ప్రజలను ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ సమస్య దశాబ్దాల తరబడి వేధిస్తోంది. ఎన్ని ప్రభుత్వాలు మారినా ఆ సమస్య మాత్రం పరిష్కారం కావడంలేదు. మెరుపుతీగలాగా ఈ సమస్య పరిష్కారం అయ్యి కానట్లుగా సుదీర్ఘకాలం సాగుతూ ప్రజలను ఆశ నిరాశలకు గురిచేస్తోంది. సుమారు లక్ష మందికిపైగా నివాసముంటున్న సింగ్‌నగర్, పాయకాపురం ప్రాంతాల్లో నెలకొన్న ఈ సమస్యను ప్రస్తుత వైసిపి ప్రభుత్వంగానీ, గత టిడిపి ప్రభుత్వంగానీ పరిష్కరించలేకపోయాయి. దీంతో వేలాది మంది ఇళ్లు ఉండీ కూడా ఏమీలేని వారిగా జీవనం సాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. వివరాల్లోకి వెళితే...

ప్రజాశక్తి-విజయవాడ

1960 నుండి వివిధ దశల్లో నగరంలోని పేదలకు పునరావాసం కింద సింగ్‌నగర్ ప్రాంతంలో, 1980 తర్వాత పాయకాపురం ప్రాంతంలో ప్రభుత్వం ఇళ్ల స్థలాలను కేటాయించింది. విజయవాడ నగర పాలక సంస్థలో అధికారంలోకి వచ్చిన కమ్యూనిస్టులు 1982 నుండి వివిధ దశల్లో సుమారు 40 వేల ఇళ్ల స్థలాలకు వీటికి పట్టాలిచ్చారు. అంతేగాక నామమాత్రపు ధరకు రిజిస్ట్రేషన్లు కూడా జరిగాయి. అయితే గత టిడిపి ప్రభుత్వ హయాంలో రెండుసార్లు ఇళ్ల రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. 2016లో ఒకసారి, 2018లో మరోసారి ప్రభుత్వం ఈ ప్రాంతంలో ఇళ్ల రిజిస్ట్రేషన్లను నిలిపివేసింది. సింగ్‌నగర్, పాయకాపురం, నందమూరినగర్, దేవినేని గాంధీపురం, బసవతారకనగర్, ముత్యాలంపాడు అంబేద్కర్ కాలనీ, జి.ఎస్.రాజు రోడ్డు ప్రాంతాల్లోని స్థలాలను ప్రభుత్వ రికార్డుల్లో అసైన్డ్ స్థలాలుగా పూపడమే ఇందుకు కారణం. ప్రభుత్వ రికార్డుల్లో చిన్న మార్పు చేస్తే ఈ సమస్య పరిష్కారమవుతుంది. కానీ అప్పటి టిడిపి ప్రభుత్వం ఈ పనిచేయలేకపోయింది. అప్పట్లో సెంట్రల్ ఎంఎల్ఏగా ఉన్న బొండా ఉమామహేశ్వరరావు చొరవ తీసుకుని ఈ సమస్యను పరిష్కరించలేకపోయారు. దీంతో ప్రజలు నానా అవస్థలు పడ్డారు. స్థలాలు ఉన్నా సరైన ఇంటి నిర్మాణానికి అవకాశంలేకుండా పోయింది. ఇంటి నిర్మాణానికి నగరపాలక సంస్థ నుండి ప్లాన్ మంజూరు కాలేదు. బ్యాంకుల నుండి రుణాలు కూడా మంజూరయ్యే అవకాశం లేదు. దీంతో కుటుంబ అవసరాలకు అమ్ముకుందామంటే కొనుగోలు చేసే వారు లేక, విద్య, వివాహ అవసరాలకు, ఇంటి అవసరాలకు ఇవి అక్కరకు రాకపోవడంతో ప్రజలు అనేక కష్టాలు పడ్డారు. చాలాకాలం భవనాల నిర్మాణం సైతం ఆగిపోయాయి. పనుల్లేక వేలాది మంది అసంఘటిత కార్మికులు అవస్థలు పడ్డారు.

2016లో 72 గంటలపాటు నిరాహార దీక్షలు

ఈ నేపథ్యంలో పౌర సంక్షేమ సంఘాల సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ సిహెచ్.బాబూరావు అప్పట్లోనే ప్రజలందరినీ సమీకరించి పార్టీలకతీతంగా ఇళ్ల రిజిస్ట్రేషన్ల సాధన సమితిని ఏర్పాటు చేసి ఐక్యకార్యాచరణగా ముందుకు సాగారు. రిజిస్ట్రేషన్లను పునరుద్ధరించాలని ఆందోళన చేపట్టారు. పైపులరోడ్డు సెంటరులో 72 గంటలపాటు నిరాహార దీక్ష చేపట్టారు. పట్టు వదలకుండా 6 నెలలు పోరాడారు. దీంతో దిగివచ్చిన టిడిపి ప్రభుత్వం రిజిస్ట్రేషన్ల పునరుద్ధరణకు జీవో జారీ చేసింది. అయితే లక్ష మందికిపైగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను పట్టించుకోకపోగా, ప్రజలంతా కలిసి చేస్తున్న పోరాటాన్నే తప్పుబట్టే రీతిలో అప్పటి ఎంఎల్ఏ బొండా ఉమా మాట్లాడారు. ఆయనతోపాటు టిడిపి నేతలు ప్రజల ముందుకు రాకుండా తప్పుకు తిరిగారు. చివరికి ప్రజా పోరాటం ఫలితంగా జరిగిన రిజిస్ట్రేషన్ల పునరుద్ధరణకు సంబంధించిన జీవో కాపీలను చూపుతూ అంతా తామే చేశామనే రీతిలో బొండా ప్రచారం చేసుకున్నారు.

2018లో నిరవధిక దీక్షలు

అయితే పాత సమస్యనే కారణంగా చూపుతూ టిడిపి ప్రభుత్వం 2018లో మళ్లీ ఇళ్ల రిజిస్ట్రేషన్‌ను నిలిపివేసింది. దీంతో సిపిఎం, సిపిఐ నేతలు అనేక పోరాటాలు చేశారు. రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. రిజిస్ట్రేషన పునరుద్ధరణ, ఇళ్ల పట్టాలు తదితర సమస్యలపై ఉద్యమ కార్యాచరణకు రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి కమిటీని ఏర్పాటు చేశారు. 53, 54, 55, 56, 57, 58, 59 డివిజన్లలో నివాసం ఉంటున్న ప్రజలను కలుపుకుని ఆందోళనలకు శ్రీకారం చుట్టారు. 2018 అక్టోబర్ 6వ తేదీ నుండి పైపులరోడ్ సెంటరులో నిరవధిక నిరాహార దీక్షలకు దిగారు. వీరికి సంఘీభావంగా సింగ్‌నగర్, పాయకాపురం ప్రాంత ప్రజలు, కార్మిక, యువజన, మహిళా, విద్యార్థి సంఘాలు, వివిధ కాలనీలకు చెందిన అసోసియేషన్ల వారు పెద్దఎత్తున పాల్గొన్నారు. డాబా కొట్లు సెంటరు వద్ద కూడా ఒక రోజు దీక్షలు చేశారు. అనేకసార్లు ధర్నాలు నిర్వహించారు. అర్బన్ తహశీల్దారు కార్యాలయం, రిజిస్ట్రార్ కార్యాలయం వద్దకు రాయబారాలు నడిపారు. పలుమార్లు జాయింట్ కలెక్టర్, కలెక్టర్లను కలిసి వినతి పత్రాలు సమర్పించారు. దీంతో అప్పటి జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం చొరవతో అర్బన్ తహశీల్దార్ స్వయంగా ఈ దీక్షా శిబిరం వద్దకు వచ్చి 15 రోజుల్లో రిజిస్ట్రేషన్లను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. కానీ రిజిస్ట్రేషన్ల పునరుద్ధరణ జరగకపోవడంతో మళ్లీ రెండుసార్లు ధర్నాలకు దిగారు. దీంతో ఎట్టకేలకు ప్రభుత్వం దిగివచ్చి మళ్లీ రిజిస్ట్రేషన్లకు అవకాశం కల్పించింది. సింగ్‌నగర్, పాయకాపురం ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ల పునరుద్ధరణ చేయించిన ఘనతను వామపక్షాల నేతలు దక్కించుకున్నారు. సిపిఎం నేత బాబూరావు పాత సింగ్‌నగర్ 23వ డివిజన్ కార్పొరేటర్‌గా ఉన్నప్పుడు సొంత స్థలం వారికి గజం 5 రూపాయలకు, కొనుగోలు చేసుకున్న వారికి గజం రూ.10లకు రిజిస్ట్రేషన్లు చేయించారు. మళ్లీ పాత 24వ డివిజన్ (పాయకాపురం) కార్పొరేటర్‌గా బాబూరావు ఎన్నికైన తర్వాత అక్కడ సొంత వారికి గజం రూ.15లకు, కొనుగోలు చేసుకున్న వారికి గజం రూ.30లకు రిజిస్ట్రేషన్ చేయించారు.

ఇళ్ల రిజిస్ట్రేషన్లు కోరుతూ చేపట్టిన నిరవధిక దీక్షల్లో పాల్గొన్న పౌర సంక్షేమ సంఘాల సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ సిహెచ్.బాబూరావు (పాదచిత్రం)

ఎన్నికల ముందు వైసిపి నేతల హడావుడి

ఇంకా సుమారు 50వ వేల గృహాల ఇళ్ల రిజిస్ట్రేషన్లు దీర్ఘకాలంగా పెండింగ్‌లోనే ఉన్నాయి. ప్రస్తుత వైసిపి ప్రభుత్వంలో ఐదేళ్లు సెంట్రల్ ఎంఎల్ఏగా ఉన్న మల్లాది విష్ణు ఈ సమస్యను పట్టించుకున్న పాపానపోలేదు. కానీ ప్రస్తుతం ఎన్నికల ముందు ఈ సమస్యను తమకు అనుకూలంగా మార్చుకునేందుకు వైసిపి ప్రభుత్వం హడావుడి చేసింది. ఎన్నికల షెడ్యూల్ త్వరలో రాబోతుందనే దశలో ఈ ప్రాంతంలోని ఇళ్లకు రిజిస్ట్రేషన్ పేరుతో వైసిపి నేతలు హడావుడి చేశారు. ప్రజల్లో వస్తున్న నిరసనలతో ఎన్నికల్లో ఎక్కడ నష్టపోతామోనని భయాందోళనల మధ్య వాంబేకాలనీ, ఆర్ఆర్‌పేట ప్రాంతాల్లో మొక్కుబడిగా ఇళ్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరిగింది. ఆరేడు వేల ఇళ్లకుగాను కేవలం 2 వేల ఇళ్లకు రిజిస్ట్రేషన్ చేసేలోపే ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేసింది. పేదల ఇళ్ల రిజిస్ట్రేషన్ సమస్యపై అటు వైసిపి, ఇటు టిడిపి దాటవేత ధోరణి ప్రదర్శించడం తప్ప చిత్తశుద్ధి కనిపించలేదనే భావన బాధిత ప్రజల్లో నేటికీ వ్యక్తమవుతూనే ఉంది.

ఎన్నికల వ్యయ పరిశీలనాధికారులకు స్వాగతం

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకునిగా నియమితులయిన ఐఆర్ఎస్ అధికారి వి.జస్టిన్‌ను గురువారం పంచాయతీరాజ్ అతిథి గృహంలో ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. విజయవాడ పశ్చిమ, సెంట్రల్, తిరువూరు, మైలవరం నియోజకవర్గాలకు పరిశీలకులుగా నియమితులయిన సౌరభ శర్మను, విజయవాడ తూర్పు, నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాలకు నియమితులైన మదన్‌కుమార్‌ను పంచాయతీరాజ్ అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ డిల్లీరావు, జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ సంపత్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

ప్రకటనలకు ఎంసిఎంసి అనుమతి తప్పనిసరి : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

సాధారణ ఎన్నికలు 2024 సంబంధించి పోలింగ్ రోజున పోలింగ్‌కు ముందు రోజున అంటే మే 12, 13 తేదీలలో ప్రింట్ మీడియాలో ఎంసిఎ సి అనుమతి లేకుండా ఎలాంటి రాజకీయ ప్రచార ప్రకటనలు ప్రచురించకూడదని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రింట్ మీడియాలో ప్రచురితమైన అభ్యంతరకరమైన మరియు తప్పుదోవ పట్టించే ప్రకటనల ఉదంతాలు గతంలో ఎన్నికల కమిషన్ దృష్టికి వచ్చాయన్నారు. ఇలాంటి ప్రకటనలు ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగిస్తాయని, కావున అటువంటి సంఘటనలు పునరావతం కాకుండా చూసేందుకు మరియు ఎలాంటి ఆవేశపూరితమైన, తప్పుదారి పట్టించే లేదా విచిత్రమైన ప్రకటనల కారణంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు, రాజ్యాంగంలోని 324వ అధికరణంలోని అధికారాలను మరియు దీనికి వీలు కల్పించే అన్ని ఇతర అధికారాలను వినియోగించుకుంటూ ఎన్నికల కమిషన్ రాజకీయ ప్రకటనల ధిక్కరణలు ముందస్తుగా ధవీకరించబడితే తప్ప, ఏ రాజకీయ పార్టీ లేదా అభ్యర్థి లేదా ఏదైనా ఇతర వ్యక్తుల సంస్థ పోలింగ్ రోజున మరియు పోలింగ్ రోజుకు ఒక రోజు ముందు ప్రింట్ మీడియాలో ప్రకటనలను ప్రచురించకూడదని ఎన్నికల సంఘం సూచించిందని అన్నారు. దరఖాస్తుదారులు రాజకీయ ప్రకటనల ప్రచురణ తేదీకి రెండు రోజుల ముందు జిల్లా స్థాయిలో ఎంసిఎంసి కమిటీకి దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

బాబుతోనే భావి తరాల భవిష్యత్తు

ప్రజాశక్తి - గుడివాడ రూరల్: రానున్న ఎన్నికల్లో చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రి చేసుకోవడం ద్వారానే భావి తరాల భవిష్యత్తు బాగుంటుందని కూటమి అభ్యర్థి వెనిగండ్ల రాము పేర్కొన్నారు. బొమ్ములూరులో గురువారం బాబు షఉ్యరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. తొలుత భారీ గజమాలతో వెనిగండ్ల రాము, రావి వెంకటేశ్వరరావు, పిన్నమనేని వెంకటేశ్వరరావు, యలవర్తి శ్రీనివాసరావులకు పార్టీ కార్యకర్తలు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ తూర్పు కృష్ణా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ గుత్తా శివరామకృష్ణ (చంటి), అర్బన్ బ్యాంకు ఛైర్మన్ పిన్నమనేని పూర్ణ వీరయ్య చౌదరి (బాబ్జి), జనసేన ఇన్‌ఛార్జి బూరగడ్డ శ్రీకాంత్ పాల్గొన్నారు.

కూటమితోనే ప్రజా సంక్షేమం : శ్రీరామ్

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: ఎన్నికల్లో ఎట్టి పరిస్థితు ల్లోనూ ఎన్డీఏ కూటమి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కలిసికట్టుగా పని చేయాలని విజయ వాడ పార్లమెంటరీ టిడిపి అధ్యక్షులు నెట్టెం శ్రీ రఘురాం పిలుపునిచ్చారు. చిల్లకల్లు రోడ్డులో గల శు భమస్తు ఫంక్షన్ హాల్ లో జగ్గయ్యపేట నియోజకవర్గ కార్యకర్తల విస్తతస్థాయి సమావేశం నిర్వహించారు. టిడిపి, జనసేన, బిజెపిల నాయకులతో కలిసి ముఖ్య అతిథిగా విజయవాడ పార్లమెంటరీ టిడిపి అధ్యక్షులు నెట్టెం శ్రీ రఘురామ్, విజయవాడ పార్లమెంట్ టిడిపి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని), టిడిపి, జనసేన, బిజెపి పార్టీల నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ టతాతయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సూపర్ సిక్స్ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు చేరువ అయ్యాయని మరింత మందికి వాటిని వివరించాలని అన్నారు. **ప్రజాశక్తి-కోడూరు :** రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో అవనిగడ్డ నియోజకవర్గం కూటమి బలపరిచిన జనసేన పార్టీ అభ్యర్థి బుద్ధ ప్రసాద్‌ని గెలిపించాలని కోడూరులోని శ్రీ గంగానమ్మ దేవాలయం వద్ద నుండి జనసేన, టిడిపి, బిజెపి నాయకులు కార్యకర్తలు ప్రచారాన్ని ప్రారంభించారు. అవనిగడ్డ నియోజకవర్గంలో అభివృద్ధి చూడాలంటే మండల బుద్ధ ప్రసాద్‌కి మాత్రమే ఓటు వేయాలని లేకుంటే అవనిగడ్డలో అబివృద్ధి కుంటుపడుతుందన్నారు. కోడూరులోని ఒకటో వార్డులో విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించారు. **ప్రజాశక్తి - గూడూరు :** లేళ్ల గురువు గ్రామంలో టిడిపి, జనసేన నాయకుల, కార్యకర్తల ఆత్మీయ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో పెడన నియోజవర్గ జనసేన, బిజెపి పార్టీలు బలపరిచిన టిడిపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కాగిత కృష్ణప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన, టిడిపి నాయకులందరూ అన్నదమ్ముల్లాగా పనిచేసి లేళ్లగురువు గ్రామంలో ఎంపి, ఎంఎల్ఎ అభ్యర్థులకు మెజార్టీ తీసుకురావాలని కోరారు.

నిబంధనలకు విరుద్ధంగా బ్యానర్

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ఎన్నికల కోడ్‌కు విరుద్ధంగా మండల కేంద్రమైన గుడ్లవల్లేరు సప్తగిరి గ్రామీణ బ్యాంక్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫొటోతో ఫ్లెక్సీ బ్యానరు ఉంది. దీన్ని చూసిన స్థానికులు ఎన్నికల కోడ్ ఉన్నప్పటికీ కోడ్‌కు విరుద్ధమైన ఇలాంటి బ్యానర్లు దర్శనం ఇవ్వటంతో ఆశ్చర్యపోయారు. దీనిపై సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాల్సి ఉంది.

తొలిరోజు నామినేషన్లు దాఖలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గ ఎన్డీయే కూటమికి చెందిన బీజేపీ అభ్యర్థి యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) గురువారం నామినేషన్ వేశారు. చిట్టినగర్ నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ మాజీ పార్లమెంటు సభ్యులు కొనకళ్ల నారాయణ, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంక న్న, టీడీపీ అధికార ప్రతినిధి నాగుల్ మీరా, చెన్ను పాటి శ్రీనివాస్, ఎమ్మెస్ బేగ్, ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షు లు అడ్డూరి శ్రీరామ్, జన సైనికులు అమ్మిశెట్టి వాసు, రజిని కూటమి అభ్యర్థి సుజనాకు ఘన స్వాగతం పలికారు.

జగ్గయ్యపేట టిడిపి అభ్యర్థిగా శ్రీరాం తాతయ్య తరపున నామినేషన్ దాఖలు చేస్తున్న శ్రీరాం సుబ్బారావు

మైలవరం : మైలవరం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి గురువారం స్వతంత్ర అభ్యర్థిగా ఒకరు నామినేషన్ వేశారు. మైలవరం అసెంబ్లీ నియోజకవర్గ 82 కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి ఇబ్రహీం పట్నానికి చెందిన వల్లభనేని నాగ పవన్ కుమార్ స్వతంత్ర అభ్యర్థిగా రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ అందజేశారు. గురువారం నుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కావడంతో ఒకరు మాత్రమే మైలవరం నియోజకవర్గం సంబంధించి ముందుగా నామినేషన్ వేశారు.

జగ్గయ్యపేట: జగ్గయ్యపేట శాసనసభ నియోజకవర్గానికి మొదటిరోజు శుక్రవారం 5 నామినేషన్‌లు దాఖలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి అర్.వెంకటేశ్వర్లు తెలిపారు. టిడిపి తరపున శ్రీరాం శ్రీదేవి, బహుజన సమాజ్ వాది పార్టీ తరపున కొదమల ప్రభుదాస్, టిడిపి శ్రీరామ్ రాజగోపాల్ తరుపున మాజీ మున్సిపల్ ఛైర్మన్ శ్రీరాం సుబ్బారావు, అంబేద్కర్ నవరంగ్ కాంగ్రెస్ తరపున చింతమల నవీన్, తెలుగు రాజ్యాధికార సమితి పార్టీ తరపున గుడిసె రాంబాబు తమ నామినేషన్‌లు జగ్గయ్యపేట నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు దాఖలు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు. నామినేషన్ ప్రారంభం అవ్వడంతో నందిగామ ఎసిపి డాక్టర్ రవి కిరణ్ పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయానికి విచ్చేసి ఎన్నికల సిబ్బందికి సలహాలు, సూచనలు చేశారు.

తిరువూరు : తిరువూరు నియోజవర్గ వైసిపి అభ్యర్థిగా నల్లగట్ల స్వామి దాస్ గురువారం దాఖలు చేశారు. పార్టీ నాయకులు పాల్గొన్నారు. బైపాస్ రోడ్డు అయ్యప్ప స్వామి దేవాలయం సమీపంలో గల వైసీపీ ఎన్నికల కార్యాలయం నుండి మెయిన్ రోడ్డు మీదగా కోకిలంపాడు రోడ్డులోని ఆర్డిఓ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశీలకులుగా గౌతం రెడ్డి వైసీపీ నాయకులు మద్దిరెడ్డి సూర్యనారా యణరెడ్డి, కలకొండ రవికుమార్, శీలం నాగనర్సిరెడ్డి, కాలసాని చెన్నారావు, నాగేశ్వరరావు, భూక్యగనియా, చలమాల సత్యనారాయణ, మాజీ జడ్పీ చైర్పర్సన్ సుధారాణి, యాదవ్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కాల సాని విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ వేస్తున్న సుజనా చౌదరి

ఆంక్షలతో ఇబ్బందులు

అయితే నామినేషన్ ప్రక్రియకు పోలీసులు ఆంక్షలు విధించడంతో నాయకులు కార్యకర్తలతో పాటు మీడియా బృందం కూడా ఇబ్బందులు పడ్డారు. ఆర్డీవో కార్యాలయానికి 100 అడుగుల దూరంలో కోకిలంపాడు రోడ్డులోనే వాహనాలు నిలిపివేయడంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. నిత్యం వాహనదారులతో రద్దీగా ఉండే ఈ రోడ్డులో ట్రాఫిక్ నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఆర్డీవో కార్యాలయంలో మీడియా కౌంటర్ కూడా ఏర్పాటు చేయలేదు. అధికారులు నిబంధన సడలించాలని, కనీసం మీడియానైనా ఆర్డీవో కార్యాలయం లోపలికి వెళ్లే అవకాశం కల్పించాలని పలువురు నాయకులు కోరుతున్నారు.

నందిగామ : రిటర్నింగ్ అధికారి (83 ఎస్సీ అసెంబ్లీ నియోజకవర్గం నందిగామ) రెవెన్యూ డివిజన్ అధికారి నందిగామ కార్యాలయంలో సాధారణ ఎన్నికలు 2024లో భాగంగా రిటర్నింగ్ ఆఫీసర్ రెవెన్యూ డివిజనల్ అధికారి నందిగామ ఏ రవీంద్రరావు గురువారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు రెండు నామినేషన్లు స్వీకరించారు. ఈ నామినేషన్ ప్రక్రియలో మూడు నామినేషన్లు స్వీకరించి ఉన్నారు. బర్రె శ్రీనివాసరావు తండ్రి వెంకటేశ్వరరావు (జై భీమ్ శ్రీనివాస్) తెలుగు రాజ్యాధికార సమితి పార్టీ వారు రెండు నామినేషన్‌లు దాఖలు చేశారు. కొత్తపల్లి సుందర్‌రావు తండ్రి కోటయ్య, స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు.



ఎన్‌డిఎ కూటమి నేతల ప్రచారం

ప్రజాశక్తి - గంపలగూడెం: ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు మద్దతుగా గంపలగూడెం టౌన్ పార్టీ నాయకులు ప్రచారాన్ని నిర్వహించారు. గురువారం ఉదయం పురవీధుల్లో పర్యటిస్తూ, సూపర్ సిక్స్ పథకాల వివరాలతో కూడిన కరపత్రాలను ఓటర్లకు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, రేపటి ఎన్నికల్లో చంద్రబాబును గెలిపిస్తే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఎంపీగా పోటీ చేస్తున్న కేశినేని చిన్ని (శివనాథ్), ఎమ్మెల్యే అభ్యర్థి కొలికపూడి శ్రీనివాసులకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా కోరారు. స్థానిక టౌన్ పార్టీ అధ్యక్షుడు కాజా రవికుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించగా, సర్పంచ్ కోట పుల్లమ్మ, మాజీ సర్పంచ్ కేతేపల్లి సత్యంబాబు తదితరులు పాల్గొన్నారు.

తండ్రి కోసం తనయుడి ప్రచారం

ప్రజాశక్తి - మైలవరం : మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ తనయుడు వసంత దేమంత సాయి తండ్రి గెలుపు కోరుతూ గురువారం మైలవరంలో ప్రచారం నిర్వహించారు. త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి కూటమి అభ్యర్థిగా వసంత కృష్ణ ప్రసాద్ మైలవరం నుండి పోటీ చేస్తున్నారు. తండ్రి కోసం తనయుడు వసంత ది మంత్ సాయి మైలవరం దేవుని చెరువులో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తన తండ్రిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కోర్టు ప్రాంగణంలో చలివేంద్రం

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు కోర్టు ప్రాంగణంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. వేసవి కాలం దృష్యా కక్షిదారుల కోసం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ చలి వేంద్రం ఏర్పాటు చేశామని అధ్యక్షుల, ప్రధాన కార్యదర్శులు వాకదాని లక్ష్మీనారాయణ, షేక్. గౌసుద్దీన్, ఎపిపి బడేమియా, న్యాయవాదులు రాజవరపు. శ్రీనివాసరావు, ఎన్.సత్యనారాయణ, కొత్తపల్లి ఆనంద్, డి.రవీంద్ర బాబు, సిహెచ్.వెంకటేశ్వరరావు, ఎన్.సుబ్బారాయుడు, పాల్గొన్నారు.

ప్రస్థాన సాధనపై అవగాహన

విజయవాడ : స్ఫూర్తి కుటుంబం ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో విజయవాడ, బందర్ రోడ్‌లోని ఠాగూర్ మెమోరియల్ లైబ్రరీలో ఆసన, ప్రాణాయామ, ధ్యానంలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు గ్రంథాలయాధికారులు తెలిపారు. ఈనెల 21 నుండి ప్రతి ఆదివారం ఉదయం 8 గంటల నుండి 9:30 గంటల వరకు ఉచితంగా శ్రీశ్రీశ్రీ గురు విశ్వస్ఫూర్తి గురువు మానవాళికి అందించిన ప్రస్థాన సాధన శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. రిజిస్ట్రేషన్ కోసం లైబ్రరీలో సంప్రదించాలని కోరారు.

పలు పార్టీల అభ్యర్థుల ప్రచారం

కూటమి అభ్యర్థి తంగిరాల సౌమ్య

ప్రజాశక్తి - నందిగామ : టీడీపీ,జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి తంగిరాల సౌమ్య గురువారం నందిగామ పట్టణం రెండవ వార్డులో కూటమి ఉమ్మడి నేతలతో కలసి సూపర్‌సిక్స్ పథకాలపై ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి అందరినీ కలసి ఆప్యాయంగా పలకరిస్తూ నందిగామ నియోజకవర్గ అభివద్ధి చేసేందుకు అవకాశం కల్పించాలని కోరుతూ ఓట్లను అభ్యర్థించారు.

వైసిపి అభ్యర్థి జగన్ మోహన్ రావు

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణంలో రైతు పేట, డివిఆర్ కాలనీ ఏరియాలో వైసిపి శ్రేణులతో కలిసి ప్రతి గడపకు తిరుగుతూ, ఎన్నికల ప్రచారంలో గురువారం ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న పాలనలోఎమ్మెల్యేగా నా ఐదేళ్ల పదవీకాలంలో నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేశా, ముఖ్యంగా గత నందిగామను - ప్రస్తుత నందిగామను పోల్చుకుంటే ఎంత అభివద్ధి జరిగిందో స్పష్టంగా కనబడుతుందన్నారు. మంచి చేశానని పూర్తిగా నమ్మితేనే ఆశీర్వదించాలని కోరారు.

టిడిపి అభ్యర్థికొలకపూడి ప్రచారం

ప్రజాశక్తి - విస్సన్నపేట : మండలం స్థానిక సత్తుపల్లి రోడ్‌లో గడపగడపకు తిరుగుతూ టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి కొలికపూడి శ్రీ నివాస్ ప్రచారం నిర్వహించారు. మేనిఫెస్టోలో పొందుపరిచిన సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ప్రచారం కొనసాగించారు.

కళ్యాణ మహోత్సవ వేదిక పనుల పరిశీలన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మండలంలోని తిరుమలగిరి గ్రామంలో గల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఈ నెల 22 నుండి 27 వరకు నిర్వహించనున్నారు. దీనిలో భాగంగా కళ్యాణ మహోత్సవం వేదికను, పార్కింగ్ ప్రదేశాలను గురువారం నందిగామ ఎసిపి రవి కిరణ్, చిల్లకల్లు ఎస్ఐ సతీష్‌తో కలిసి ప్రత్యేకంగా పరిశీలించారు. అనంతరం యాత్రికులతో దేవాలయం కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఎసిపి రవి కిరణ్ మాట్లాడుతూ తిరుమలగిరి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి వార్షిక కళ్యాణ మహోత్సవం ఎన్నికల నిబంధనలు ప్రకారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తిరుమలగిరి దేవాలయం, ఎండోమెంట్స్, పోలీస్ సిబ్బంది తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. 23న కళ్యాణం, 24న రథోత్సవం సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, డిజెలకు అనుమతి లేదని తెలిపారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి నూతక్కి వెంకట సాంబశివరావు మాట్లాడుతూ స్వామి వారి కళ్యాణము రోజు ఉదయం 11 గంటలు నుండి రాత్రి 12 గంటలు వరకు అన్నదానం ఉంటుందన్నారు. ఈ సంవత్సరము వేదిక మీదకు ముందు ప్రత్యేకంగా ఎటువంటి పాసులు ఇవ్వటం లేదని తెలిపారు. కళ్యాణం టికెట్ తీసుకున్న వారికే కళ్యాణము చేయటానికి అనుమతి ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు తిరునగరి రామకృష్ణచార్యులు, యాత్రికులు దేవాలయం సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎసిపి రవికిరణ్

సిపిఐ ఎంఎల్ ఎన్నికల మేనిఫెస్టో విడుదల

ప్రజాశక్తి - విస్సన్నపేట : విస్సన్నపేటలో సిపిఐఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి డి.హరినాథ్ ఆయన ఇంటి ఆవరణలో ఎన్నికల మేనిఫెస్టో గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపిని బిజెపితో చేతులు కలిపిన టిడిపి, జనసేనలను, వైసిపిలను ఓడించాలని ఆయన అన్నారు. రాబోవు ఎన్నికల్లో మోడీని ఓడించి బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని ఇండియా వేదికను గెలిపించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో దుర్గం పుల్లారావు, పరికల కళావతి, చాట్ల బాబురావు, గోవిందు మారియా తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సూర్య దేవర లక్ష్మీనారాయణ దేవాలయంలో చోరీ

ప్రజాశక్తి - విస్సన్నపేట : మండలంలోని నరసాపురం గ్రామంలో శ్రీ సూర్య దేవర లక్ష్మీనారాయణ దేవాలయంలో హుండీ అపహరించి పక్కనే ఉన్న పంట పొలాల్లోకి తీసుకువెళ్లి పగలగొట్టి నగదు దొంగలు దోచుకెళ్లారు. ఈ విషయమై ఆలయ నిర్వాహకులు ఆర్‌బిఎస్ జాతీయ అధ్యక్షులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు (బుడ్డయ్య) మాట్లాడుతూ చట్ట ప్రకారం ముందుకు వెళతామని ఆయన అన్నారు.

అగ్నికుల క్షత్రియులతో ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి - అవనిగడ్డ : తీర ప్రాంత గ్రామాల అభివృద్ధి తమ మొదటి ప్రాధాన్యత అని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ హామీ ఇచ్చారు గురువారం అవనిగడ్డలోని జనసేన నాయకులు చిలకలపూడి పాపారావు కార్యాలయం వద్ద అగ్నికుల క్షత్రియుల సంగనేతలతో బుద్ధ ప్రసాద్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకార గ్రామాలు గడచిన ఐదేళ్లలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు రహదారులు కూడా లేక అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తాను విజయం సాధించిన వెంటనే ఆ గ్రామాలకు రహదారి సౌకర్యాలు మెరుగుపరచడం ప్రతి ఒక్కరికి తాగునీరందేలా చూడటమే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. తాను గతంలో మూడుసార్లు ప్రజాప్రతినిధిగా పనిచేసిన సమయంలో సముద్రపు కరకట్టలను అభివృద్ధి చేశామని పూర్తిగా కోతకు గురవుతున్న ఈల చెట్ల దిబ్బ దీవికి రివిట్‌మెంట్ వాళ్ళ నిర్మించి గ్రామం కోతకు గురి కాకుండా నివారించానని ప్రతి గ్రామానికి రహదారులు తీసుకొచ్చినట్లు తెలిపారు. తనకు పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బాలశౌరికి గాజు గ్లాసు గుర్తుపై ఓట్లు వేసి గెలిపించవలసిందిగా మత్స్యకార సంఘాల నాయకులకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర సర్పంచ్ సంక్షేమ సంఘం అధ్యక్షులు చిలకలపూడి పాపారావు అధ్యక్షులు జరిగిన ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ సంప్రదాయ మత్స్యకారుల సేవాసమితి ప్రధాన కార్యదర్శి లకనం నాగాంజనేయులు కొప్పనాతి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న మండలి

నూతన ఎయిర్ కంప్రెసర్లు విడుదల

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ

సరికొత్త టెక్నాలజీతో ఇఎల్‌జిఐ ఆధ్వర్యంలో ఎయిర్ కంప్రెసర్లను మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు సంస్థ రీజనల్ ఇన్‌ఛార్జి కె. ఎస్.రాజశేఖర్ తెలిపారు. ఎం.జి.రోడ్డులోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఎయిర్ కంప్రెసర్ల తయారీలో అగ్రగామిగా ఉన్న ఇఎల్‌జిఐ సంస్థ తక్కువ ఖర్చుతో వినియోగదారులకు ఎక్కువ లాభదాయకంగా ఉండే విధ:గా నూతన ఎయిర్ కంప్రెసర్లను తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈ కొత్త మెషీన్లు కంప్రెస్డ్ ఎయిర్ టెక్నాలజీలో చెప్పుకోదగిన పురోగతిని సాధించాయన్నారు. 90-110 కెడబ్ల్యు కంప్రెసర్ సిరీస్‌లో తక్కువ జీవితకాల ఖర్చులతో వినియోగదారులకు 15 శాతం వరకు గణనీయమైన శక్తి సామర్థ్యాలను అందిస్తుందని తెలిపారు. రానున్న కాలంలో మరిన్ని నూతన ఉత్పత్తులను మార్కెట్లోకి తీసుకురానున్నట్లు తెలిపారు.

ఉప్పాల రాము ప్రచారం

ప్రజాశక్తి - బంటుమిల్లి

ప్రజా దీవెన కార్యక్రమంలో పాల్గొని గడపగడపను సందర్శిస్తూ పెడన వైసిపి అభ్యర్థి ఉప్పాల రాము పర్యటించారు. కృష్ణా జిల్లా జడ్పీ చైర్ పర్సన్ ఉప్పాల హారిక పాల్గొని కరపత్రాలు పంపిణీ చేశారు. పెడన ఎంఎల్‌ఎ అభ్యర్థిని ఎంపి అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖర్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బంటుమిల్లి ఎంపిపి వెలివల చిన్నబాబు బంటుమిల్లి మండల కన్వీనర్ సుజ్ఞానం మహేష్ బంటుమిల్లి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పాలుడుగు బాబూరావు మత్స్య శాఖ డైరెక్టర్ తిరుమల శ్రీనివాసరావు వైస్ ఎంపిపి వడిమి చిన్నారి బాబు పాల్గొన్నారు.

గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి - వత్సవాయి : రాబోయే ఎలక్షన్లలో ఎలాంటి గొడవలు సృష్టించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏసిపి నందిగామ డాక్టర్ రవి కిరణ్ హెచ్చరించారు. మండలంలోని కంభంపాడు గ్రామంలో గ్రామ ప్రజలకు శాంతి భద్రతలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రతి ఒక్కరు స్నేహపూర్వకంగా మెలగాలని, ఎవరికి వారు ఇష్టమైన పార్టీకి ఓటు వేసుకొని తిరిగి రావాలని అన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట వత్సవాయి ఎస్ఐ అభిమన్యు పోలీసులు ఉన్నారు. **గంపలగూడెం:** జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కోడ్ అమల్లో ఉందని స్థానిక ఎస్ఐ ఎస్.శ్రీనివాస్ తెలిపారు. ప్రజలకు, యువతకు ఎన్నికలపై ప్రత్యేక అవగాహనపై సదస్సు నిర్వహించారు. గురువారం రాత్రి మండలంలోని లింగాల గ్రామంలో జరిగిన సదస్సులో మాట్లాడుతూ, ఎవరైనా ఇతర పార్టీల విషయమై వలనగరా ప్రస్తావించొద్దని తెలిపారు. ఎటువంటి అసాంఘిక సంఘటనలకు పాల్పడొద్దన్నారు. అటువంటి చర్యల్లో చర్యల్లో ఎవరైనా పాల్గొంటే చట్టపరమైన చర్యలకు అర్హులవుతారని హెచ్చరించారు.

వైసిపిలో చేరిక

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామానికి చెందిన కూచిపూడి చిట్టిబాబు, షేక్ కరిముల్లా, డొక్కా బాబులు ప్రతిపక్ష టిడిపిని వీడి ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను సమక్షంలో గురువారం వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా ఉదయభాను పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

13వ డివిజన్‌లో అవినాష్ పర్యటన

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : 13వ డివిజన్‌లోని ఎలక్ట్రిసిటీ కాలనీలో విజయవాడ తూర్పు నియోజకవర్గ వైసిపి అభ్యర్థి దేవినేని అవినాష్ గురువారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. డివిజన్‌లోని ప్రతి ఇంటికి వెళ్లి రానున్న ఎన్నికల్లో వైసిపిని గెలిపించాల్సిందిగా కోరారు. అనంతరం అవినాష్ మాట్లాడుతూ అభివృద్ధి అంటే జగన్ ప్రభుత్వమే గుర్తుకు వస్తుందన్నారు. రానున్న ఎన్నికల్లో వైకాపా మళ్లీ అధికారంలోకి రానుందని అభివృద్ధి అన్ని విధాలుగా జరుగుతుందని తెలిపారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

ప్రజాశక్తి - విస్సన్నపేట : స్థానిక లిటిల్ ఫ్లవర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకో వలసిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రమాద సమయంలో పాటించాల్సిన నివారణ చర్యల గురించి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఫైర్ ఆఫీసర్ బి.నానిక తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు నిబంధనలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు.

కూటమి నాయకుల ప్రచారం

ప్రజాశక్తి - అవనిగడ్డ : కూటమి నాయకులు నాగాయలంక మండల పరిధిలోని నాలి గ్రామంలో కూటమి అభ్యర్థులు వల్లభనేని బాలశౌరి మండలి బుద్ధ ప్రసాద్ విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు మత్స్యకార మహిళలు రక్షిత మంచినీటి కోసం పడుతున్న ఇబ్బందులను కూటమి నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. మండలి వెంకట్రాం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో గాజు గ్లాస్ గుర్తుకు ఓట్లు వేసి బాలశౌరి బుద్ధ ప్రసాద్‌లను గెలిపించాలని కోరారు.

ప్రచారంలో కొడాలి నాని

కొడాలి నాని ప్రచారం

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ పట్టణంలో ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) ఎన్నికల ప్రచారం గురువారం 22వ రోజుకు చేరుకుంది. పట్టణంలోని 21, 22వ వార్డుల్లో గత పర్యటనలో మిగిలిన మందపాడు, మంద పాడు కాలనీ, ఆదర్శనగర్ పరిసర ఏరియాల్లో ఎమ్మెల్యే కొడాలి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత మందపాడు లోని శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానం వద్ద వైఎస్ఆర్‌సిపి శ్రేణులు, ప్రజా నీకం గజ మాలలతో ఎమ్మెల్యే నానికు ఘన స్వాగతం పలికారు. ప్రజ లందరూ తమ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై నొక్కి ఎమ్మెల్యేగా తన ను,ఎంపీగా సింహాద్రి చంద్రశేఖర్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

జనసేన నాయకుల ప్రచారం

ప్రజాశక్తి - అవనిగడ్డ : మండల పరిధిలోని తుంగలవారిపాలెం గ్రామంలో జనసేన పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గురువారం సాయంత్రం గ్రామంలో పర్యటించి ఎన్డీఏ కోటమి తరుపున పోటీ చేస్తున్న అసెంబ్లీ అభ్యర్థి మండలి పెద్ద ప్రసాద్ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వల్లభనేని బాలశౌరిలను గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఓట్లు అభ్యర్థించారు.

వెనిగండ్ల అల్లుడు ప్రచారం

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ పట్టణంలోని 13వ వార్డులో తన మామ వెనిగండ్ల రామును గెలిపించాలని పిన్నమనేని ప్రతాప్ గురువారం ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా విస్తృత స్థాయి ప్రచారం చేస్తూ గ్లాస్ గుర్తుకు, సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

'ఆరోగ్య శ్రీ'తో పేదలకు ప్రయోజనం

ప్రజాశక్తి - మచిలీపట్నం రూరల్ : ఆరోగ్యం, విద్య ప్రజలకు ఒక హక్కుగా లభించాలని వైఎస్సార్ ఆరోగ్య శ్రీ కింద 25 లక్షల వరకూ ఉచిత చికిత్స కార్యక్రమాన్ని సిఎం జగన్మోహనరెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్నట్లు వైసిపి మచిలీపట్నం ఎంఎల్ఎ అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) తెలిపారు. గురువారం మచిలీపట్నం మండలంలోని వాడపాలెం గ్రామంలో వైఎస్సార్ సి పి మచిలీపట్నం ఎం పి అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్ర శేఖర్ తో కలిసి ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.

ఫీల్డ్ అసిస్టెంట్‌ను తొలగించాలి


ఎంపిడిఒకు వినతిపత్రం అందజేసిన కూలీలు

ప్రజాశక్తి - వత్సవాయి : కన్నెవీడు గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న చిట్టెమ్మను విధుల నుంచి తొలగించాలని కనివిడి గ్రామం నుండి ఉపాధి హామీ కూలీలు భారీ స్థాయిలో మండల కేంద్రమైన వత్సవాయిలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. స్పందించిన ఎంపిడిఒ భరత్ రాజ్ వారితో మాట్లాడగా ఇటీవల కాలంలో ఫీల్డ్ అసిస్టెంట్ అవినీతికి పాల్పడుతుందని కూలీలతో చేయించాల్సిన పనులను కూలీల వద్దనుండి ప్రతి ఒక్కరి వద్ద నుండి రూ.250 వసూలు చేసి జెసిబితో పని చేయిస్తుందని, పనికి రానివారికి సైతం హాజరు నమోదు కావడం, పనిచేసేవారికి ఒక్కరోజు హాజరు మాత్రమే వేయడం, అదేమని అడిగితే 'మీదిక్కున్నచోట చెప్పుకోండి అని సమాధానమివ్వడంతో కూలీలు ఆమె పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పనిచేసిన హాజరు వేయించుకోవాలని చిట్టెమ్మ పనిచేసే వద్దకు కిలోమీటర్ల దూరం నడవాల్సి వస్తుందనివారు వాపోతున్నారు. గ్రామస్తులు హాజరు వేస్తే వచ్చే డబ్బు చెరిసగం అనే కొత్త పంధాని అవలంబిస్తున్నట్లు చెబుతున్నారు.ఆమె మాట వినకపోతే అందరి ముందు గొడవకు కాలు దువ్వుతుందని ఉపాధి హామీ కూలీలు తమ గోడును ఎంపిడిఒ భరత్ రాజ్ ముందు ఆందోళన వెళ్లబుచ్చారు. గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదుపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి వాస్తవ అవాస్తవాలను వెలికి తీసి ఫీల్డ్ అసిస్టెంట్‌పై వచ్చిన ఆరోపణలు నిజమని తెలిసినట్లయితే ఉన్నతాధికారుల సూచనల మేరకు ఆమెను విధుల నుండి తొలగించేలా చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు హామీ ఇవ్వడంతో గ్రామస్తులు ఆందోళనను విరమించుకున్నారు.

సక్కుబాయికి నివాళులు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ తల్లి శ్రీరాం సక్కుబాయి గత కొన్ని రోజుల క్రితం మృతి చెందారు. గురువారం సక్కుబాయి పెద్దకర్మ సందర్భంగా తాతయ్య నివాసంలో ఎన్టీఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం శ్రీ రఘురామ్ శ్రీరాం సక్కుబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తాతయ్య కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరాం సుబ్బారావు, యానాల గోపీచంద్, సూరపనేని సుబ్బారావు, ముత్తవరపు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

20, 21 తేదీల్లో పుస్తకాల పంపిణీ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం ఆధ్వర్యంలో ఉచిత పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఏప్రిల్ 20, 21 తేదీల్లో విజయవాడ సర్వోత్తమ గ్రంథాలయంలో జరుగుతుందని, 20వ తేదీ ఉదయం 9 గంటలకు ఈ కార్యక్రమాన్ని మనసు ఫౌండేషన్ స్థాపకులు ఎం.వి.రాయుడు ప్రారంభిస్తారని సంఘ ప్రధాన కార్యదర్శి డాక్టర్ రావి శారద ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో సాధారణ గ్రంథాలతో పాటు తత్వశాస్త్రం, మతాలు, ఆధ్యాత్మిక, సాంఘిక, భాష, ఇంజనీరింగ్, వైద్య, విజ్ఞాన శాస్త్రాలు, కళలు, తెలుగు, ఆంగ్ల సాహిత్య గ్రంథాలు, చరిత్ర, బాల సాహిత్యం, వ్యక్తిత్వ వికాసం తదితర విషయాలకు చెందిన పుస్తకాలే కాకుండా పదో, ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు సంబంధించిన వివిధ విద్యాసంస్థల స్టడీ మెటీరియల్స్‌తో కలిపి దాదాపు 35 వేలకు పైగా పుస్తకాలు ఈ కార్యక్రమంలో పంపిణీ చేయనున్నట్లు ఆమె తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఈ పంపిణీ జరుగుతుందని, విషయ ప్రాతిపదికగా విభజించి ప్రదర్శిస్తున్న ఈ పుస్తకాల నుండి పౌరులు ఎవరైనా తమకు నచ్చిన రెండు పుస్తకాలను ఎంపిక చేసుకొని తీసుకు వెళ్లవచ్చన్నారు. వృత్తి విద్యా కోర్సులు పుస్తకాలు ఈ ప్రదర్శనలో ఉంటాయి కాబట్టి నగర, జిల్లా పౌరులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

కెబిఎన్ కళాశాలలో కౌన్సెలింగ్ సెంటర్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విద్యార్థులు వారి తల్లిదండ్రుల సౌకర్యార్థం కెబిఎన్ కళాశాలలో కౌన్సిలింగ్ సెంటర్‌ను నిర్వహించనున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలను ఉత్తీర్ణులైన విద్యార్థులు మున్ముందు ఏ కోర్సులు తీసుకుంటే మంచిది, ఏ కోర్సుల ద్వారా ఏ విధమైన ఉపాధి అవకాశాలు ఉన్నాయి, డిగ్రీ కోర్సులకు ఏలా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చనే అంశాలను అధ్యాపకులు కౌన్సిలింగ్ సెంటర్‌కు వచ్చే విద్యార్థులకు వివరిస్తారని పేర్కొన్నారు. మరింత సమాచారం కోసం ఫోన్ నెంబర్లు 9182907747, 9494759593కు సంప్రదించాలని కోరారు.

బ్రిడ్జిస్టోర్ టురంజా 6ఐ టైరు విడుదల

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : బ్రిడ్జిస్టోన్ ఇండియా ప్యాసింజర్ వెహికల్స్ సెగ్మెంట్‌లో కొత్తతరం టైర్ టురంజా 6ని నగర మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు బ్రిడ్జిస్టోన్ మేనేజింగ్ డైరెక్టర్ హిరోషి జాన్ తెలిపారు. నగరంలోని ఓ హోటల్‌లో గురువారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నూతన టైర్లను మార్కెట్లోకి విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ భారతీయ రోడ్ల కోసం ప్రత్యేకంగా అభివృద్ధి చేసిన టైర్ టురంజా 6ఐ అన్నారు. అత్యుత్తమ ఇంధన సామర్థ్యం, వేర్‌లైఫ్‌తో ప్రీమియం కంఫర్ట రైడ్ అనుభవాన్ని అందిస్తుందన్నారు. ఈ టైర్ 14 అంగుళాల నుండి 20 అంగుళాల వరకు 36 ఎస్కేయూలలో అందుబాటులో ఉంటుందన్నారు. ప్రీమియం వాహనాల కోసం ఈ కొత్త టైర్‌ను విడుదల చేసినట్లు తెలిపారు.

నేడు పలువురు నామినేషన్లు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఇండియా వేదిక బలపరిచిన విజయవాడ పశ్చిమ నియోజకవర్గ సిపిఐ అభ్యర్థి జి.కోటేశ్వరరావు శుక్రవారం ఉదయం నామినేషన్ దాఖలు చేయనున్నారు. స్థానిక లెనిన్ భవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ మాట్లాడుతూ ఇండియా కూటమి తరపున కాంగ్రెస్, సిపిఎం బలపరిచిన సిపిఐ అభ్యర్థి జి.కోటేశ్వరరావు నామినేషన్ కార్యక్రమానికి ప్రజలు స్వచ్ఛందంగా తరలి వచ్చి ఆశీర్వదించాలని కోరారు. జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ నామినేషన్ సందర్భంగా శుక్రవారం ఉదయం 9 గంటలకు కెఎల్.రావు పార్క్ వద్ద నుంచి ప్రారంభమవుతుందని పశ్చిమ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ పత్రాలు దాఖలు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి నక్కా వీరభద్రరావు, కార్యదర్శివర్గ సభ్యులు పంచదార్ల దుర్గాంబ, రమణారావు తదితరులు పాల్గొన్నారు.

భవానీపురం : వైసిపి విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ ఆసిఫ్ శుక్రవారం ఉదయం నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈ సందర్భంగా భవానీపురంలోని నియోజకవర్గ ఎన్నికల ప్రధాన కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకులతో

మాట్లాడుతున్న సిపిఐ అభ్యర్థి కోటేశ్వరరావు

మాట్లాడుతున్న వైసిపి అభ్యర్థి ఆసిఫ్

సమావేశమై ఏర్పాట్లపై చర్చించారు. ఆసిఫ్ మాట్లాడుతూ శుక్రవారం ఉదయం 8 గంటలకు పంజా సెంటర్ నుంచి భారీ ర్యాలీ ప్రారంభమవుతుందని చెప్పారు. పశ్చిమ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎమ్మార్వో కార్యాలయం సమీపం వరకు ర్యాలీ కొనసాగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో మేయర్ రాయన భాగ్యలక్ష్మి, పశ్చిమ ఎన్నికల పరిశీలకులు గుబ్బ చంద్రశేఖర్, పలువురు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

శ్రీ రామ పట్టాభిషేకం నృత్య ప్రదర్శనలు

ప్రజాశక్తి - వన్ టౌన్ : శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం, దుర్గగుడి లో ధర్మ పథం కళా వేదిక పై వసంత నవరాత్రి మహోత్సవములు సందర్భంగా గురువారం శ్రీరామ్ పట్టాభిషేకం నత్య ప్రదర్శనలు జరిగాయి. ఇంద్రకీలాద్రిపై శ్రీరామ పట్టాభిషేకం జరిగిన సందర్భంగా గురువారం సాయంత్రం శ్రీ కనక దుర్గా నత్య మందిర్, విజయవాడ - యల్లాజ్యోసుల అనురాధ వారిచే శ్రీ రామ పట్టాభిషేకం నత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అయోధ్య లో పుత్ర కామేష్టి యాగం, రామ లక్ష్మణ, భరత, శత్రుఘనల జననం, యాగ రక్షణ, సీతా స్వయంవరం, అరణ్య వాసం, రామ రావణ యుద్ధం,శ్రీరామ పట్టాభిషేకం అంశాలతో నిండిన రామాయణ ఇతివత కూచిపూడి నత్య రూపకం అద్భుతంగా ప్రదర్శించారు.- దేవస్థానం లో ఉదయం శ్రీరామ పట్టాభిషేకం జరుగటం, సాయంత్రం సీతా నగరం ఆలయం లో శ్రీరాముని పవిత్ర కష్ణానదిలో విహారం చేయించటం, రాత్రి ఇంద్రకీలాద్రి పై రామ పట్టాభిషేకం ఇతి వత్తంతో నత్య రూపకం ప్రదర్శన జరుగటం శ్రీ రామ కప కు నిదర్శనం అని, వసంత నవరాత్రుల్లో ఇటువంటి విభిన్న కార్యక్రమములు ఏర్పాటు చేయడం చాలా సంతోషం గా ఉందని ఆలయ కార్యనిర్వహనాధికారి కే. ఎస్. రామరావు అన్నారు. ప్రదర్శన అనంతరం నత్య బందం నకు శ్రీ అమ్మ వారి చిత్ర పటం, ప్రసాదం అందజేసి సత్కరించారు.

ఘనంగా 'ఈద్ మిలాప్'

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఆల్ మునీర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బెంజిసర్కిల్ వద్ద గల శేషసాయి కళ్యాణమండపం నందు గురువారం సాయంత్రం 'ఈద్ మిలాప్' కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు, నగరంలోని పలువురు ప్రముఖులు పాల్గొని ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రంజాన్ పండుగ అనంతరం ముస్లిం పెద్దలంతా ఒకచోట కలసి నిర్వహించుకునే పండుగ కార్యక్రమం ఈద్ మిలాప్ కార్యక్రమం ప్రతి ఏటా నిర్వహిస్తున్నామని ఆల్ మునీర్ ఫౌండేషన్ చైర్మన్ మునీర్ అహ్మద్ తెలిపారు. ఈకార్యక్రమంలో జమాత్ మత పెద్దలు జమాతే ఇస్లామీ హిందీ రాష్ట్ర అధ్యక్షులు రఫీక్ అహ్మద్, కార్యదర్శి కరీముద్దీన్, తబ్లిక్ జమాత్ పెద్దలు పాల్గొన్నారు. వీరితో పాటు పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్, విజయవాడ తూర్పు నియోజకవర్గం వైసిపి ఇన్‌ఛార్జి దేవినేని అవినాష్, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, మైనారిటీ ప్రెసిడెంట్ ఖాదర్ భాషా , డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, కార్పొరేటర్ రెహానా నాహిద్, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ అలీమ్‌తో పాలు పలువురు నగర ప్రముఖులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా స్పీడ్ బ్రేకర్

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ శివారు అనాసాగరం నాంచారమ్మ తల్లి దేవాలయ వద్ద జాతీయ రహదారిపై వేసిన స్పీడ్ బ్రేకర్ వాహన చోదకులకు ప్రాణాంతకంగా తయారైంది. గతంలో ఎన్నడూ ఇక్కడ స్పీడ్ బ్రేకర్ లేకపోవడంతో యథాలాపంగా వాహనా చోదకులు స్పీడ్ బ్రేకర్‌ను గమనించక జారిపడుతున్నారు. ఇప్పటి వరకు ఐదు నుంచి ఆరుగురు వాహన చోదకులు జారి కింద పడిపోయినట్లు స్థానికులు చెబుతున్నారు. స్వల్ప గాయాలతో తిరిగి లేచి వెళ్ళిపోయారు. రాత్రి పూట కావడం, ఆకస్మికంగా స్పీడ్ బ్రేకర్ వేయడం, విషయం వాహన చోదకులకు తెలిసేలా ఎలాంటి సిగ్నల్స్ ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ఆ ప్రాంత వాసులు, వాహన చోదకులు ఆవేదన వ్యక్తం చేశారు.

ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పీడ్ బ్రేకర్ వద్ద ఏదైనా సిగ్నల్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

వడదెబ్బ నివారణకు హోమియో

ప్రజాశక్తి - నందిగామ : సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ కాపా భాను ప్రసాద్ సాకారంతో ఎండలు ఎక్కువగా ఉండటం వల్ల వడదెబ్బ నివారణకు బాటసారులకు ఉచితంగా హోమియో టాబ్లెట్లు 2వేల మందికి అందజేశారు. గురువారం సత్య దివ్యాంగుల సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వాహకులు రామిరెడ్డి కోటి సూర్యం, మిత్రుల సహకారంతో గత కొన్ని సంవత్సరాలుగా ప్రతి నెల వికలాంగులకు బియ్యం పంపిణీ చేశారు. ఏడు సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం ఎండాకాలం మూడు నెలలు మధ్యాహ్నం 12 గంటలకు మజ్జిగ, ఉదయం నుంచి సాయంత్రం వరకు మంచినీళ్ల దాతల సహకారంతో అందజేస్తున్నామని తెలిపారు. నందిగామ పట్టణ ప్రజలు, పరిసర ప్రాంతాల నుండి వచ్చే వారందరూ హోమియో టాబ్లెట్లు అందరికీ అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రామిరెడ్డి కోటి సూర్యం తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన నవరాత్రి ఉత్సవాలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి, దేవస్థానంలో ఈ నెల 9వ తేదీ నుండి 18 వరకు జరిగిన వసంత నవరాత్రోత్సవాలు గురువారం పూర్ణాహుతి కార్యక్రమంతో ముగిసినట్లు ఆలయ ఇఒ కె.ఎస్.రామరావు తెలిపారు. ఆలయ యాగశాలలో ఆలయ స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద శర్మ, వైదిక కమిటీ సిబ్బందిచే శాస్త్రోక్తంగా పూర్ణహుతి కార్యక్రమం నిర్వహించగా ఆలయ ఈవో దంపతులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ నెల 19వ తేదీ శుక్రవారం నుండి దేవస్థానంలో చైత్ర మాస బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయని ఇఒ ఒక ప్రకటనలో తెలిపారు.

శ్రీరాముల వారి పట్టాభిషేకం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాది మహామండపం 7వ అంతస్తు (రాజగోపురం ఎదురుగా) ధర్మపదం వేదికలో ఆలయ వైదిక సిబ్బంది, ప్రధానార్చకులు, అర్చక సిబ్బందిచే వేదపండితుల మంత్రోచ్ఛరణలు, మంగళ వాయిద్యాల నడుమ శ్రీ రాముల పట్టాభిషేకం గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కెఎస్.రామరావు పాల్గొన్నారు. దేవస్థానంలో నిర్వహించిన శ్రీరాముల వారి పట్టాభిషేక మహోత్సవానికి విచ్చే ప్రసాదం స్వీకరించారు. **గంపలగూడెం:** సీతారాముల రథోత్సవ కార్యక్రమం గురువారం రాత్రి ఘనంగా జరిగింది. శ్రీరామనవమి పర్వదినాన జరిగిన కళ్యాణం అనంతరం శ్రీ స్వామివార్లను భక్తుల దర్శనార్థం రథోత్సవం నిర్వహించారు. చల్లని ఆహ్లాదకర సమయంలో స్థానిక సీతారామస్వామి ఆలయము నుండి ప్రారంభమైన ఈ రథోత్సవం పురవీధుల్లో యాత్రికులకు దర్శనమిచ్చారు. ప్రసాదం పంపిణీ చేశారు.

ఇంద్రకీలాద్రిపై నిర్వహిస్తున్న కల్యాణం

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.